స్వకృషి
సహకార ఉద్యమం

# స్వకృషి
# మహిళా పొదుపు సంఘాలు

## ప్రగతి నివేదిక : 2025-26


సహకార వికాస సంస్థ

55-1-131, సహవికాస కాలనీ, చింతగట్టు క్యాంపు వద్ద, హనుమకొండ - 506 015, తెలంగాణ

ఫోన్: 0870 - 298-2744

ఈమేల్: office@cdf-sahavikasa.net వెబ్‌సైట్: www.cdf-sahavikasa.net



సిద్దిపేట-1 మహిళా పొదుపు సమితిలో సంఘాల పాలకవర్గ
సభ్యులకు ఉపవిధులపై శిక్షణ ఇస్తున్న సమితి ప్రతినిధులు



పోరండ్ల మహిళా పొదుపు సమితి పరిధిలోని
ముంజంపల్లి పొదుపు సంఘంలో
బృంద చర్చలు చేస్తున్న సమిష్టి బాధ్యతా బృందం

## విషయ సూచిక


1 పొదుపు సంఘాల వార్షిక మహాసభలు 7
2. సభ్యులు అప్పుపై చెల్లించిన వడ్డీ, సంఘాలు సభ్యులకు ఇచ్చిన బోనస్ వివరాలు 10
3. పొదుపు సమితులు సభ్య సంఘాలకు ఇచ్చే నియమిత పొదుపులపై వడ్డీ వివరాలు 11
4. సామూహిక నిధి పథకాలు 12
5. బ్యాంకులలో పొదుపు సమితుల నిక్షేపాలు, మిగులు నిధులు 14
6. మహిళా పొదుపు సమితుల నెలవారీ ఆడిట్ సేవ 14
7. సహవికాస ఆడిట్ సేవ 14
8. సంఘాల రోజువారీ పర్యవేక్షణ 17
9. బృంద సమావేశాలు 18
10. సంఘాలలో బకాయిల వసూళ్ళు 19
11. పొదుపు సంఘాలలో నిధుల పరిరక్షణ 20
12. ప్రత్యేక అప్పులు 21
13. పొదుపు సంఘాల పాలకవర్గ సమావేశాలు 21
14. కంప్యూటరీకరణ 22
15. మార్గదర్శకులు 24
16. పొదుపు సమితుల సాధారణ మహాసభలు 25
17. పొదుపు సమితుల వార్షిక మహాసభలు 25
18. ప్రాంతీయ సమావేశాలు 26
19. సమితిలో సంఘాల సభ్యత్వం 15 దాటినట్లైతే రెండు సమితులుగా విభజన 26
20. శిక్షణా కార్యక్రమాలు 26
21. 2025-26లో సహవికాసలో జరిగిన నెలవారీ సమితి ప్రతినిధుల సమావేశంలో సమితి అధ్యక్షులు చేసిన ముఖ్య తీర్మానాలు 27
22. నిధుల అపహరణ 30
23. సంఘాల, సమితుల ఆర్థిక ప్రగతి 32
24. ప్రగతి పట్టికలు 34




మడికొండ-2 మహిళా పొదుపు సమితి పరిధిలోని
ధర్మసాగర్-2 సంఘంలో
పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న సంఘ, సమితి ప్రతినిధులు



శంకరపట్నం మహిళా పొదుపు సమితి పరిధిలోని
గద్దపాక పొదుపు సంఘంలో సాక్షుల సమక్షంలో సభ్యురాలికి
అప్పును పంపిణీ చేస్తున్న సంఘ అధ్యక్షులు

# మహిళా పొదుపు సంఘాలు

## ప్రగతి నివేదిక : 2025-26

స్వయం సహాయం, పరస్పర సహాయం, ప్రజాస్వామ్యం ప్రాతిపదికలుగా ఒకే రకమైన అవసరాలున్న కొంత మంది వ్యక్తులు కలిసి తమ అవసరాలను తీర్చుకొనుటకు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. పొదుపు, అప్పు సేవలను అందించే సహకార సంఘాలను పొదుపు సహకార సంఘాలుగా వ్యవహరిస్తున్నాము. ఈ సంఘాలలోని సభ్యులు తమ నియంత్రణతో, తమ సొంత నిధులతో, తమ శ్రేయస్సు కొరకు సమర్థవంతమైన సేవలను పొందడం ద్వారా తమ ఆర్థిక, సామాజిక స్థితిని మెరుగుపరచుకోవటానికి తామే ఏర్పాటు చేసుకున్న సహకార సంఘాలు స్వకృషి పొదుపు సహకార సంఘాలు.

1990లో వరంగల్ చుట్టుప్రక్కల గ్రామాలలో మహిళా పొదుపు సంఘాలను మహిళలు ఏర్పాటు చేసుకొనుట ప్రారంభించినారు. అదే విధంగా నేటి వరకు కరీంనగర్, సిద్ధిపేట, జనగామ చుట్టు ప్రక్కల గ్రామాలలో కూడా సంఘాలు ఏర్పాటు అయినవి. ఈ సంఘాల ముఖ్య ఉద్దేశాలు:

1 గ్రామీణ ప్రాంతాలలో ఒక క్రమపద్ధతిలో నియమిత పొదుపు చేసుకోవడం. అంతేకాకుండా అవిరత, నిర్ణీత, సాధారణ పొదుపులు చేసుకునే అవకాశం

2 ఆర్థిక అవసరాలకు నియమిత, అవిరత, నిర్ణీత పొదుపుల ఆధారంగా అప్పులు పొందడం

3 నెలలో కనీసం ఒకరోజు సంపాదనను పొదుపు చేసుకోవడం వలన వృద్ధాప్యంలో ఇతరులపై ఆధారపడకుండా గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం

ఈ సంఘాలు పటిష్టవంతంగా పనిచేయడానికి అవసరమైన వాతావరణాన్ని కల్పించడానికి సహకార వికాస సంస్థ (సహవికాస) గత 36 సంవత్సరాలుగా కృషి చేస్తున్నది. రూ 10లతో ప్రారంభమైన పొదుపులు నేడు రూ 15,790లకు చేరుకున్నాయి. సభ్యుల పొదుపులపై సంఘం కలిపిన బోనస్ రూ 50,285లు కలదు. సభ్యులకు ఇచ్చే అప్పు అర్హత రూ 500ల నుండి రూ 2,00,000లకు పెరిగింది. చేతి రాతతో ప్రారంభమైన లెక్కల నిర్వహణ కంప్యూటరీకరణకు చేరుకొని నేడు కంప్యూటర్ ద్వారా జమరశీదును జారీచేయడం జరుగుతున్నది.

పొదుపు సంఘాల ప్రతినిధులు సమితులు, సహవికాస అందిస్తున్న శిక్షణలు పొంది తమ నైపుణ్యాన్ని, సమర్థతను పెంచుకుంటున్నారు. తద్వారా సంఘాల నిర్వహణలో చురుకుగా పాల్గొంటూ సంఘాలను పటిష్టవంతంగా నడిపిస్తున్నారు.

సభ్యుల ఆలోచనాధోరణిని, అనుకూల దృక్పథాన్ని ప్రభావితం చేసే వివిధ రకాల జనాకర్షణ పథకాలను, పరిస్థితులను అధిగమించే విధంగా సంఘాల పాలకవర్గ సభ్యులు తయారుకావాలి. ఈ రోజున ఏవిధంగానైతే సభ్యులు తమ వాస్తవమైన ఆర్థిక అవసరాలను తీర్చుకుంటున్నారో అదేవిధంగా ముందు తరాలు కూడా తమ ఆర్థిక అవసరాలను తీర్చుకోగలిగే విధంగా పాలకవర్గ సభ్యులు సంఘాలను నడిపించగలగాలి. ఈ విధంగా నడిపించాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. సంఘాలను ఏర్పాటుచేసి వాటిని ఒక స్థాయికి తీసుకురావటం ఎంత కష్టమో ఎదిగిన సంఘాలను ముందుకు తీసుకుపోవటం మరింత కష్టం. సంఘాలను ఒక స్థాయికి తీసుకురావటానికి అవసరమైన నైపుణ్యత ఒకటైతే, స్థాయికి ఎదిగిన సంఘాలను కాపాడుకోవటానికి అవసరమైన నైపుణ్యత మరొకటి. ఉద్యమ కార్యకర్తలు ఈ వ్యత్యాసాన్ని గమనించి తాము స్థాపించుకున్న సంఘాలను ఎల్లకాలం కాపాడుకోవాలంటే తమ నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని, స్థోమతను పెంచుకోవాలి.

ఏ సంస్థ అయినా వ్యక్తులతో కాకుండా పద్ధతుల ఆచరణతో మాత్రమే దీర్ఘకాలం కొనసాగుతుందని సహవికాస నమ్ముతుంది. సంఘాలలో, సమితులలో జరిగే వార్షిక, సాధారణ మహాసభలలో వచ్చిన సలహాలు, సూచనల ప్రకారం ఉద్యమ నాయకులు సంఘాలను మరింత పటిష్టవంతంగా నడిపించుటకు సవాళ్ళను గుర్తిస్తున్నారు. గుర్తించిన సవాళ్ళను అధిగమించడానికి నూతన పద్ధతులను రూపొందించుకొనటం జరుగుతున్నది. ఈ విధంగా స్వకృషి పద్ధతులను రూపొందించుకోవటమే కాకుండా ఈ పద్ధతుల అమలుపై ఎప్పటికప్పుడు ఉద్యమ నాయకులు సమీక్షించుకోవటం జరుగుతున్నది. స్వకృషి ఉద్యమంలో భాగస్వాములైన సంఘాలు విజయవంతంగా నడవడానికి అవి రూపొందించుకున్న పద్ధతులను పాటించడమే ఒక ముఖ్య కారణం. అలాగే కేవలం సభ్యుల సొంత నిధులతో అవి పనిచేయుటం మరొక కారణం. సంఘాల అభివృద్ధికి ఏ పద్ధతులైతే రూపొందించుకున్నామో వాటిని ఉద్యమ కార్యకర్తలు మరచిపోయినట్లయితే సంఘాలు కుంటుపడే అవకాశం ఉంది. పొదుపు సంఘాలు ఈ స్థాయిలో ఉండటానికి సభ్యుల, పాలకవర్గ సభ్యుల, సిబ్బంది నీతి, నిజాయితీలనే విలువలే ముఖ్య కారణం. ఈ సంఘాలు తరతరాలకు సేవలను అందించాలంటే సభ్యులు తమ బాధ్యతలను విస్మరించకూడదు, పాలకవర్గసభ్యులు తమ నిబద్ధతను కోల్పోకూడదు, సిబ్బంది తమ నిజాయితీని విడిచిపెట్టకూడదు. ఈ సంఘాలు కేవలం వ్యక్తుల ప్రమేయంతో కాకుండా పద్ధతుల అమలు ద్వారానే తరతరాలకు చిరకాలం సేవలందిస్తాయి. అంతేకాకుండా ఉద్యమ నాయకులు తమవలె ఉద్యమం కొరకు పనిచేసే ఉద్యమ కార్యకర్తలను గుర్తించి ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని తయారు చేస్తున్నారు. ఇది ఉద్యమానికి శుభ పరిణామం.



## శ్రీ మామిడి రామారెడ్డిగారు, పద్మశ్రీ పురస్కార గ్రహీత - ఒక వ్యక్తికాదు వ్యవస్థ

సమాజంలో కొంతమంది వ్యక్తులు కేవలం వ్యక్తులుగా మాత్రమే ఉండరు, వారు ఒక ఆలోచన, ఒక విధానం, ఒక వ్యవస్థగా నిలుస్తారు. శ్రీ మామిడి రామారెడ్డిగారి పేరు వినగానే అలాంటి భావన కలుగుతుంది. వారి జీవన విధానం, పనితీరు, మాటతీరు ఇవన్నీ కలిపి ఒక సుస్థిరమైన వ్యవస్థను నిర్మించాయి. అందుకే వారు ఒక వ్యక్తిగా కాకుండా ఒక వ్యవస్థగా కనిపిస్తారు.

శ్రీ రామారెడ్డిగారి పూర్తి పేరు శ్రీ మామిడి రామారెడ్డి. వీరు 1943లో శ్రీమతి నీలమ్మగారు, శ్రీ భోజిరెడ్డిగార్లకు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ గ్రామంలో జన్మించారు. వీరి భార్య పేరు శ్రీమతి శ్యామలగారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

శ్రీ రామారెడ్డిగారు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డిగ్రీ పట్టా పొందారు. అదే యూనివర్సిటీ నుండి జర్నలిజంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీని కూడా పూర్తి చేశారు. అంతేకాకుండా, ఢిల్లీ యూనివర్సిటీలో, అమెరికాలోని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీలో ఉన్నత అధ్యయనలు చేశారు.

సహకార ఉద్యమం, స్వచ్ఛంద ఉద్యమం, మరియు స్థానిక స్వపరిపాలన వంటి అంశాలపై ఆయనకు విశేషమైన ఆసక్తి ఉంది. ఆయన వృత్తి జీవితం 1965-66లో న్యూ ఢిల్లీలోని సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్‌లో రీసెర్చ్ అసోసియేట్‌గా ప్రారంభమైంది. ఆ తర్వాత 1966-67లో న్యూ ఢిల్లీలోని 'పేట్రియాట్' పత్రికలో రిపోర్టర్ మరియు సబ్ ఎడిటర్‌గా పనిచేశారు. స్థానిక పరిపాలనలో కూడా ఆయన క్రియాశీలకంగా పాల్గొన్నారు. 1967-70 మధ్య శంషాబాద్ గ్రామ పంచాయతీ అధ్యక్షుడిగా, 1970-76 మధ్య రాజేంద్రనగర్ పంచాయతీ సమితి అధ్యక్షుడిగా సేవలందించారు.

శ్రీ మామిడి రామారెడ్డిగారు 1975లో సహకార వికాస సంస్థను (సహవికాస) (Cooperative Development Foundation) హైదరాబాద్‌లో స్థాపించి 1975–99 వరకు చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు. సహవికాసను 2000 సంవత్సరంలో స్వకృషి పొదుపు సహకార ఉద్యమానికి మెరుగైన సేవలను అందించుటకు వరంగల్‌కు మార్చడమైనది. దీనికి 2000–2009 వరకు అధ్యక్షులుగా వ్యవహరించారు. 1990 నుండి మహిళా పొదుపు సంఘాలను, 1992 నుండి పురుషుల పొదుపు సంఘాలను ఏర్పాటు చేయడంలో వీరు కీలక పాత్రను పోషించారు. ఈ సంఘాలు పొదుపులు, అప్పులు మరియు బీమా సేవలను అందిస్తాయి. 1999లో ధాన్య విత్తన రైతు సంఘాలను, 2002లో భారత దేశంలోనే మొట్టమొదటి మహిళా డేరీని, పాల సహకార సంఘాలను ములుకనూరులో ఏర్పాటు చేసినారు. 31 మార్చి 2026 నాటికి, సహవికాస తెలంగాణలోని వరంగల్ నగరం చుట్టూ 320 గ్రామాలలో 363 పొదుపు సహకార సంఘాలలో 1,58,000 మంది గ్రామీణ మహిళలతో 300 కోట్ల మొత్తం నిధులతో మరియు 250 పొదుపు సహకార సంఘాలలో 1,15,000 మంది పురుషులతో 280 కోట్ల మొత్తం నిధులతో కలిసి పనిచేస్తోంది.

సహకార చట్టాల రూపకల్పనలో రామారెడ్డిగారి పాత్ర అపారమైనది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1995లో ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సహకార సంఘాల చట్టం 1995 (APMACS చట్టం (Andhra Pradesh Mutually Aided Cooperative Societies Act 1995) లేదా సమాంతర చట్టం) ముసాయిదా మరియు ఏకగ్రీవ ఆమోదంలో వీరు కీలక పాత్రను పోషించారు. ఇతర ఎనిమిది రాష్ట్ర ప్రభుత్వాలకు సరళీకృత, సమాంతర సహకార చట్టాల అమలు కోసం సంస్థాగత మరియు వ్యక్తిగత సహాయాన్ని వీరు అందించారు.

వీరి ప్రధాన లక్షణం చొరవ. బాధ్యతను ఎవరూ అప్పగించకపోయినా, పరిస్థితి అసాధారణంగా అనిపిస్తే ముందుకు వచ్చి పనిచేయడం వారి సహజ స్వభావం.

వీరి ఆలోచనలో ఒక ముఖ్యమైన అంశం వ్యక్తి ఆధారిత వ్యవస్థ కాదు, విధాన ఆధారిత వ్యవస్థ. సంస్థలు వ్యక్తులపై కాకుండా విధానాలపై ఆధారపడి నడవాలి. వ్యక్తులు తాత్కాలికం, వారు మారిపోవచ్చు. కానీ స్పష్టమైన నియమాలు, ప్రణాళికలు, విధానాలు ఉంటే సంస్థ స్థిరంగా కొనసాగుతుందని వీరు నమ్మేవారు. అందుకే పెద్ద సంస్థలు వ్యవస్థీకృతంగా పనిచేస్తూ విజయవంతంగా నడుస్తాయి .

నిజమైన సేవ నిస్వార్థంగా, హృదయపూర్వకంగా ఉండాలి. సేవ ప్రచారం కోసం కాదు, మార్పు కోసం మాత్రమే.

విద్య, జ్ఞానం ఉన్నా నిరాడంబరత లేకపోతే వ్యక్తిత్వం అసంపూర్ణం అని వీరు ఆచరించి చూపినారు.

స్వచ్ఛంద సంస్థలు కేవలం సహాయం చేయడానికి కాదు, వ్యవస్థీకృతంగా సమస్యలను పరిష్కరించడానికి అని వీరు భావించేవారు. హైదరాబాద్‌లోని సంగం లక్ష్మీబాయి విద్యాపీఠ్‌ను అభివృద్ధి పరచడం ద్వారా బాలికలకు, మహిళలకు విద్యను అందించే శాశ్వతమైన వాతావరణాన్ని వీరు కల్పించారు.

శ్రీ మామిడి రామారెడ్డిగారి జీవితం కేవలం ఒక వ్యక్తి కథ కాదు, ఇది ఒక వ్యవస్థను నిర్మించడం ఎలా అనే దానికి ఒక ఉదాహరణ. వీరు ఒక మార్గదర్శకులు, గురువులు, స్ఫూర్తిప్రదాత. వీరి ఆలోచనలు, విలువలు మనలో కొనసాగుతూ, మనలను ప్రేరేపిస్తూ ఉంటాయి. దురదృష్టవశాత్తు, వీరు 26–10–2025న కన్నుమూశారు. అయితే, వీరి మరణానంతరం, వీరు సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా 2026లో ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత ప్రభుత్వం ఇచ్చింది. తేది 23–06–2026న న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన 'పద్మ' అవార్డుల ప్రదానోత్సవంలో శ్రీ మామిడి రామారెడ్డిగారి పేరున ఇచ్చిన పద్మశ్రీ అవార్డును వారి సతీమణి శ్రీమతి శ్యామలగారు తీసుకోవడమైనది.

వీరు నిర్మించిన సంస్థలను, స్వకృషి పొదుపు సహకార సంఘాలను, సమితులను కాపాడుకోవడమే వీరికి మనం ఇచ్చే ఘనమైన నివాళి.

## సహకార వికాస సంస్థ:

సహకార ఉద్యమాన్ని వ్యాప్తి చేసేందుకు ఏర్పడిన స్వచ్ఛంద సంస్థ సహవికాస. ఈ సంస్థ 1975లో ఏర్పడి, ఆంధ్రప్రదేశ్ సంఘాల నమోదు చట్టం కింద నమోదైనది. సహకార రంగంపై ఆసక్తి కలిగిన వారు 12 మందికి మించకుండా స్వచ్ఛందంగా కలిసి నడిపించుకుంటున్న సంస్థ. ఇది హైదరాబాద్‌లో ఏర్పడింది. ప్రస్తుతం హనుమకొండలో కొనసాగుతున్నది. సహకార వికాస సంస్థను సహవికాస అని కూడా పిలుస్తారు. ఇది లాభార్జన సంస్థ కాదు.

సహకార సిద్ధాంతాన్ని, సూత్రాలను ఆధారంగా చేసుకొని బాధ్యతతో, అధికార వికేంద్రీకరణతో, ప్రజాస్వామ్య పద్ధతిలో, స్వయం సహాయం, పరస్పర సహాయం ప్రాతిపదికలుగా, స్థానిక వనరులను సమర్థవంతంగా సమీకరిస్తూ, పెంపుచేస్తూ పనిచేసే సంస్థలుగా సహకార సంఘాలు పని చేయడానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడమే సహవికాస ఉద్దేశం. సమాజం సర్వతోముఖాభివృద్ధి చెందటానికి సహకార సంఘాలు మంచి ఉపకరణాలని సహవికాస నమ్మకం.

ఒక్కొక్కరుగా చేయలేని పనులను కొంత మంది వ్యక్తులు సంఘటితంగా ఏర్పడి సహకార భావంతో చేయవచ్చునని, ఏ గ్రామమైన అభివృద్ధి చెందాలంటే కింద పేర్కొన్న సంస్థలు ముఖ్యమైనవి అని సహవికాస భావన.

- గ్రామ స్థాయిలో సహకార సంఘాలు
- స్వచ్ఛంద సంస్థలు (యువజన సంఘాలు, మహిళా సంఘాలు మొదలైనవి.)

పైన పేర్కొన్న సంస్థలు మంచిగా నడిచినప్పుడే ఆ సభ్యులు ఎదిగి గ్రామాలు అభివృద్ధి చెందుతాయని సహవికాస నమ్మకం. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడం కొరకు సహకార రంగాన్ని బలోపేతం చేయడం అనే ముఖ్యమైన ఉద్దేశ్యంతో సహవికాస స్వకృషి సహకార ఉద్యమంతో కలిసి పనిచేస్తున్నది.

1975-85 మధ్యకాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గ సభ్యులకు, తమ సంఘాలను పటిష్టవంతంగా నడుపుట కొరకు సహకార వికాస సంస్థ శిక్షణలను ఇవ్వడం జరిగింది.

సహవికాస 1990 సంవత్సరం నుండి మహిళా పొదుపు సహకార సంఘాలను, 1992 సంవత్సరం నుండి పురుషుల పొదుపు సహకార సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది.

సహకార సంఘాలు విజయవంతంగా నడుచుట కొరకు, సభ్యులు తమంతట తాము సంఘాలను నడుపుకొనుట కొరకు సహకార వికాస సంస్థ ఎంత కృషి చేసిననూ, సహకార సంఘాలు కుంటుపడుతున్నవని గ్రహించడం జరిగింది.

సంఘాలు కుంటుపడుటకు కారణాలను గమనించగా 1964 చట్టమే అడ్డంకి అని సహవికాస గ్రహించింది. ఆ చట్టంలో ఆచరణకు సాధ్యంకాని అంశాలు సభ్యేతరుల, ప్రభుత్వ, ప్రభుత్వాధికారుల, రాజకీయ నాయకుల జోక్యం, ప్రమేయం ఎక్కువగా ఉండడమే అని తెలిసింది. ఇందుకై 1985-95లో కొత్త చట్టం ఏర్పాటుకై సహవికాస కృషి చేసింది. దీని ఫలితంగా 01 జూన్ 1995న కొత్త చట్టం అమలులోకి వచ్చింది. సాధారణంగా కొత్త చట్టం రూపొందించినప్పుడు పాత చట్టం రద్దు అవుతుంది. కాని 1995 చట్టం వచ్చినప్పటికి 1964 చట్టాన్ని రద్దు చేయకుండా రెండు చట్టాలు అమలులో ఉన్నాయి. అందుకే ఈ కొత్త చట్టాన్ని సమాంతర చట్టం అని, మ్యాక్స్ చట్టం అని పిలుస్తున్నాము. సహవికాస ఏర్పాటు చేసిన సహకార సంఘాలను 1995 సంవత్సరం నుండి ఈ చట్టం కింద నమోదు చేయటం జరుగుతున్నది.

1995 చట్టం కేవలం ఒక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా ఏర్పాటు చేయుటకు సహకార వికాస సంస్థ 1995 నుండి కృషి చేసింది. దీని ఫలితంగా భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌తో పాటు కొన్ని ఇతర రాష్ట్రాలలో కొత్త చట్టాన్ని తీసుకురావడం జరిగింది.

సహవికాస ఏర్పాటు చేసిన సంఘాలలో కొన్నింటిని 1995 చట్టం కింద నమోదు చేయడం జరిగింది.

## స్వకృషి సహకార ఉద్యమ ఆరంభం నుండి సహకార వికాస సంస్థ అందిస్తున్న సేవలు:

1. సభ్యులకు సహకార విద్యా కార్యక్రమాలు
2. పాలకవర్గ సభ్యులకు ఉపవిధులపై, 1995 చట్టంపై శిక్షణా కార్యక్రమాలు
3. సంఘాల గణకులకు సంఘ లెక్కల నిర్వహణపై శిక్షణా కార్యక్రమాలు
4. సంఘాల, సమితుల గణకులకు, అధ్యక్షులకు కంప్యూటర్ లెక్కల నిర్వహణపై శిక్షణా కార్యక్రమాలు
5. సమితుల గణకులకు లెక్కల ఆడిట్‌పై శిక్షణా కార్యక్రమాలు
6. సమితులకు నెలవారీ ఆడిట్ సేవ
7. సంఘాలకు టెస్ట్ ఆడిట్ సేవ
8. సంఘాలకు టెస్ట్ చెక్ సేవ
9. సంఘాల పాలకవర్గ సమావేశాలకు హాజరు
10. సంఘాల సాధారణ మహాసభలు, వార్షిక మహాసభలకు హాజరు
11. సమితుల పాలకవర్గ, సిబ్బంది సమావేశాలకు హాజరు
12. సమితుల సాధారణ మహాసభలు, వార్షిక మహాసభలకు హాజరు
13. సమితుల అధ్యక్షుల, ఉపాధ్యక్షుల ఎన్నికల నిర్వహణ
14. సంఘాల, సమితుల విభజనలో సహాయం అందించటం
15. సమితుల అధ్యక్షుల, పర్యవేక్షకుల, గణకులతో కార్యశాలల ఏర్పాటు
16. 2004లో పొదుపు సంఘాల లెక్కల కంప్యూటరీకరణ కొరకు స్వకృషి అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి పరచటం జరిగింది.
17. 2009 నుండి హార్డ్‌వేర్ సేవలు
18. 2010 నుండి సామూహిక నిధి పథకం - 1
19. 2013 నుండి సామూహిక నిధి పథకం - 2 (పురుషులు), 2014 నుండి సామూహిక నిధి పథకం - 2 (మహిళలు)
20. 2016 నుండి మార్గదర్శకుల సామూహిక నిధి పథకం
21 2021 నుండి స్వకృషి అకౌంటింగ్ నూతన సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి పరచటం జరుగుతున్నది.
22. 2023 నుండి ప్రాంతీయ సమావేశాలకు హాజరు.

## 1. పొదుపు సంఘాల వార్షిక మహాసభలు

మహిళా పొదుపు సంఘాల ఆర్థిక సంవత్సరం 1 ఏప్రిల్‌న ప్రారంభమై 31 మార్చితో ముగుస్తుంది. ఉపవిధుల ప్రకారం ఆర్థిక సంవత్సరం ముగిసిన మూడు నెలలలోపు అనగా 30 జూన్‌లోపు సంఘాలు తమ వార్షిక మహాసభలను నిర్వహించుకోవాలి. ఆడిట్ చేసిన వార్షిక లెక్కలను, వార్షిక నివేదికను తయారుచేసి మహాసభను నిర్వహించుట సంఘ పాలకవర్గం బాధ్యత.



*వరంగల్ మహిళా సమితి పరిధిలో విష్ణుపురి-1 సంఘ వార్షిక మహాసభలో నివేదికను చదువుతున్న సంఘ అధ్యక్షులు*

31 మార్చి 2026నాటికి 33 మహిళా పొదుపు సమితులలో 363 సంఘాలు కలవు. వీటిలో 360 సంఘాలు 30 జూన్ 2026నాటికి వార్షిక మహాసభలను నిర్వహించుకున్నాయి. ఇందులో 3 సంఘాలు వార్షిక మహాసభను నిర్వహించుకోలేదు. వార్షిక మహాసభను నిర్వహించుకోకపోవడానికి గల కారణాలు:

- ఈ సంఘాలలో లావాదేవీలు సక్రమంగా జరగకపోవడం
- ఈ సంఘాల పాలకవర్గాలు బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించకపోవడం.

వార్షిక మహాసభలకు హాజరైన సభ్యుల అభిప్రాయాలు కింది విధంగా ఉన్నాయి:

1.1 కొన్ని సంఘాలలో సభ్యుల పేర్లపై పాలకవర్గ సభ్యులు, గణకులు అప్పులు తీసుకుంటున్నారు. ఇటువంటి వారిని పదవి నుండి తప్పించడమే కాకుండా సంఘం నుండి వారి సభ్యత్వాన్ని తొలగించాలి.

1.2 సంఘాల పాలకవర్గాలు మార్చి నెలలో బకాయి వసూళ్ళపై చూపించిన శ్రద్ధ మిగిలిన నెలలలో చూపించాలి.

1.3 వెనుకబడిన సంఘాలలో ఉత్సాహవంతులైన సభ్యులు పాలకవర్గ సభ్యులుగా ఉండుటకు ముందుకు రావాలి.

1.4 స్వకృషి పొదుపు ఉద్యమాన్ని విస్తరింపచేయాలి.

1.5 సంఘాల సభ్యులకు ఉపవిధులపై సమితి ప్రతినిధులు శిక్షణా కార్యక్రమాలను ఇవ్వాలి.

1.6 ప్రతీ సంవత్సరం మహాసభకు ముందు సమితి పాలకవర్గానికి ఎన్నికలపై అవగాహన కల్పించాలి.

1.7 సమితిలో కనీసం కొన్ని సంఘాల టెస్ట్ చెక్, టెస్ట్ ఆడిట్ సహవికాస చేయాలి.

1.8 సంఘాల నూతన పాలకవర్గ సభ్యులకు ఉపవిధులపై సహవికాస శిక్షణలు ఇవ్వాలి.

68 సంఘాల వార్షిక మహాసభలకు సహవికాస ప్రతినిధులు హాజరైనారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో 8 సమితుల పరిధిలోని 14 సంఘాలు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నవి. అలాగే 31.03.2026నాటికి 30 సమితుల పరిధిలోని 149 సంఘాలు 25 సంవత్సరాలు (Silver Jubilee) పూర్తి చేసుకున్నవి.

**పొదుపు సంఘాలలో ఎన్నికలు:** పొదుపు సంఘాలలో ప్రతి సంవత్సరం రొటేషన్ పద్ధతిలో పాలకవర్గంలో నాలుగు స్థానాలు ఖాళీ అవుతాయి. ఈ ఖాళీ అయిన స్థానాలను పూరించుటకై మహాసభకు ఐదు రోజుల ముందు అర్హత కలిగిన సభ్యుల నుండి నామినేషన్లు స్వీకరించబడతాయి. నాలుగుకు మించి నామినేషన్లు వచ్చినట్లైతే వార్షిక మహాసభ రోజు రహస్య బ్యాలెట్

పద్ధతిలో ఎన్నికలు నిర్వహించబడతాయి. పోటీ చేసిన అభ్యర్థుల నుండి నలుగురిని పాలకవర్గ సభ్యులుగా ఈ ఎన్నికలలో సభ్యులు ఎన్నుకుంటారు. 2026-27 సంవత్సరానికిగాను 14 సంఘాలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించుకున్నాయి.

కొన్ని సంఘాలలో, సమితులలో పాలకవర్గ సభ్యుల, అధ్యక్షుల, ఉపాధ్యక్షుల ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతున్నాయి. ఇది సాధ్యమైనంత వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరుపుకోవడమే మంచిది.



*హుజురాబాద్-1 మహిళా సమితి పరిధిలోని ధర్మరాజుపల్లి సంఘ వార్షిక మహాసభ అనంతరం అధ్యక్షుల ఎన్నికలో పాల్గొన్న సమితి, సంఘాల ప్రతినిధులు*

ఏర్పరచుకున్న పద్ధతులను అనుసరించి స్వేచ్ఛాపూరిత వాతావరణంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగే విధంగా చూడవలసిన బాధ్యత సభ్యులపై, ఉద్యమ కార్యకర్తలపై ఉంది. 2026-27 సంవత్సరానికిగాను 30 సంఘాలలో రహస్య బ్యాలెట్ పద్ధతిలో అధ్యక్షుల ఎన్నికలు జరిగినాయి. అదేవిధంగా 9 సంఘాలలో రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఉపాధ్యక్షుల ఎన్నికలు జరిగినాయి.

- **పొదుపు సంఘాలలో రాజకీయాల దుష్ప్రభావం**

స్వకృషి మహిళా పొదుపు సహకార సంఘాలు స్థాపించి 36 సంవత్సరాలు పూర్తి అవుతున్నవి. ఈ సంఘాలు స్థాపించిననాటి నుండి ఎన్నో సమస్యలను ఎదుర్కొని, మరెన్నో సవాళ్ళను అధిగమించి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని తదనుగుణంగా పద్ధతులను తయారు చేసుకొని, కొత్త విధానాలను రూపొందించుకొని, వాటిని సమర్థవంతంగా అమలు చేస్తూ సభ్యులకు మెరుగైన సేవలను అందించే విధంగా స్వకృషి పొదుపు సహకార సంఘాలను నడుపుకుంటున్నాము. ఈ రోజు నాటికి అనగా 31 మార్చి 2026 వరకు 363 సంఘాలు, 33 సమితులు, 1,58,135 సభ్యులు, 300 కోట్ల 89 లక్షల నిధులతో మహిళా పొదుపు సంఘాలు విజయవంతంగా నడుపబడుతున్నాయి. పొదుపు సంఘాలు ఎంతగా అభివృద్ధి చెందుతున్నవో అంతగా సంఘాలను కాపాడవలసిన బాధ్యత కూడా ఉద్యమ నాయకులపై ఉన్నది.

మన పొదుపు సంఘాలలో రాజకీయాలు, కుల, మత వర్గ విబేధాలు రానీయొద్దు అని సహవికాస గత కొన్ని సంవత్సరాలుగా చెపుతున్నప్పటికి కొన్ని సంఘాలలోని కొందరు పాలకవర్గ సభ్యులు, అధ్యక్షులు, గణకులు తమ బాధ్యతలను విస్మరించి గ్రామంలో తమ పేరు ప్రతిష్ఠలను పెంచుకోవాలనే స్వార్థపూరిత ఆలోచనలతో సంఘ శ్రేయస్సుకు భంగం కలిగే విధంగా క్రింద పేర్కొన్న అంశాలను అమలుపరుస్తూ ప్రవర్తిస్తున్నారు.

- గ్రామ రాజకీయాలు
- ప్రలోభాలు
- అనైతిక ప్రభావాలు

**గ్రామ రాజకీయాలు:**

- గ్రామంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తమ పార్టీకి చెందినవారు గెలుపొందే విధంగా పొదుపు సంఘ పాలకవర్గ సభ్యుల, అధ్యక్షుల, ఉపాధ్యక్షుల ఎన్నికలలో పరోక్షంగా పాల్గొంటున్నారు. మరి కొందరు రాజకీయపరంగా

తాము ఎదగాలనే ఉద్దేశంతో పొదుపు సంఘాలను మెట్లుగా వాడుకుంటున్నారు. అలాగే ఎన్నికైన పాలకవర్గ సభ్యులు పార్టీల వారీగా చీలిపోతున్నారు.

**ప్రలోభాలు:**

- సంఘ సభ్యులను, పాలకవర్గ సభ్యులను నగదు రూపేనా, వస్తు రూపేనా, విందు, వినోదాల రూపేనా ఇంకా గ్రామంలో ఉన్న స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రలోభ పెడుతున్నారు.

**అనైతిక ప్రభావాలు:**

- గతంలో సంఘ, సమితి పాలకవర్గ సభ్యులుగా, అధ్యక్షులుగా వ్యవహరించినవారు, గణకులుగా పనిచేసినవారు, ప్రస్తుతం పనిచేస్తున్నవారిలో కొందరు తాము సూచించిన వ్యక్తులే గెలిచే విధంగా కొన్ని సంఘాలను, సమితులను ప్రభావితం చేస్తున్నారు.
- కొన్ని సంఘాలలో సభ్యులు, పాలకవర్గ సభ్యులు తమ కులానికి చెందినవారే పాలకవర్గ సభ్యులుగా గెలిచే విధంగా కొన్ని సంఘాలను ప్రభావితం చేస్తున్నారు.
- సభ్యులకు ప్రయోజనం చేకూరే ఉద్యమ నిర్ణయాలను అమలు చేయవలసి ఉండగా కొందరు ఉద్యమ ప్రతినిధులు తమ సొంత అభిప్రాయాలే నిర్ణయాలుగా అయ్యే విధంగా తోటి పాలకవర్గ సభ్యులను ప్రభావితం చేస్తున్నారు. తద్వారా సభ్యులకు అందే సేవలు కొంత మేరకు తగ్గుతున్నాయి.

ప్రతీ సంవత్సరం వార్షిక మహాసభలు జరిగే సందర్భంలో సహవికాస ప్రతినిధులకు వచ్చే ఫోన్ కాల్స్ ద్వారా పైన పేర్కొన్న విషయాలు తెలుస్తున్నవి.

ఇదే విధంగా సంఘాలు, సమితులలో జరిగినట్లయితే భవిష్యత్‌లో సంఘ నిధులకు, సభ్యుల శ్రేయస్సుకు, సంఘాల మనుగడకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. అలాగే నిధుల అపహరణ, దుర్వినియోగం జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. కావున సభ్యులు పైన పేర్కొన్న విషయాలను గమనించి స్వకృషి పొదుపు ఉద్యమ పద్ధతులకు, విధానాలకు అనుగుణంగా పనిచేసి సంఘాలను, సభ్యుల నిధులను, కాపాడగలిగే నాయకులనే ఎన్నుకోవాలి. సభ్యులు ఇప్పుడు పొందుతున్న సేవలను ముందు తరాల సభ్యులు కూడా పొందే విధంగా సంఘాలను నడపాలనే ఉద్దేశంతో సభ్యులు, పొదుపు ఉద్యమ నాయకులు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సహవికాస ఆశిస్తున్నది.

## సంఘంలో సభ్యత్వం 800 దాటినట్లైతే ఆ సంఘాన్ని రెండు సంఘాలుగా విభజన

సంఘంలో సభ్యత్వం 800 దాటినట్లైతే నిర్వహణ, పర్యవేక్షణా సౌలభ్యం కొరకు ఆ సంఘాన్ని రెండు సంఘాలుగా విభజన చేసుకోవాలి. తద్వారా సంఘ పాలకవర్గ సభ్యులు స్వకృషి పొదుపు ఉద్యమ పద్ధతులను పూర్తి స్థాయిలో అమలు చేసి సభ్యులకు మెరుగైన సేవలను అందించడం జరుగుతుంది. ఈ విధంగా విభజన చేయడాన్ని ప్రతికూల అంశంగా భావించకుండా సభ్యుల శ్రేయస్సు కొరకై ఈ భావనను సహకారులందరు ప్రోత్సహించాలి. 2025-26సంవత్సరానికి 11 సమితులలోని 18 సంఘాలు విభజన జరిగి, అదనంగా 17 సంఘాలు ఏర్పడినవి. వివరాలు కింది విధంగా ఉన్నాయి:

| క్ర సం | సంఘం | కొత్తగా ఏర్పడిన సంఘాలు | సమితి |
|---|---|---|---|
| 1 | పాపయ్యపేట | 1 | ముక్తుంపురం |
| 2 | శ్రీనివాస | 1 | ములుకనూరు |
| 3 | చౌరస్తా | | |
| 4 | బస్టాండు | | |
| 5 | ధర్మారం | 1 | ఊకల్ |
| 6 | గట్టుదుద్దెనపల్లి | 1 | పోరండ్ల |
| 7 | పెద్దపాపయ్యపల్లి | 1 | హుజురాబాద్-1 |
| 8 | బొమ్మకల్ | 1 | |
| 9 | కడిపికొండ | 1 | మడికొండ-1 |
| 10 | మడికొండ-2 | 1 | |
| 11 | స్వకృషి | 2 | హుస్నాబాద్-1 |
| 12 | జులైవాడ | 1 | వరంగల్ |
| 13 | తుమ్మనపల్లి | 1 | హుజురాబాద్-2 |
| 14 | నారాయణగిరి | 1 | మడికొండ-2 |
| 15 | ముప్పారం | 1 | |
| 16 | ధర్మసాగర్ | 1 | |
| 17 | మడికొండ-3 | 1 | |
| 18 | హనుమాన్ | 1 | హుస్నాబాద్-2 |
| | **మొత్తం** | **17** | **11** |

## 2. సభ్యులు అప్పుపై చెల్లించిన వడ్డీ, సంఘాలు సభ్యులకు ఇచ్చిన బోనస్ వివరాలు

ఉద్యమంలో నిర్ణయించుకున్న పద్ధతుల ప్రకారం సంఘ నిధులు రూ 10 లక్షలలోపు ఉన్నట్లైతే అప్పుపై వడ్డీ 18% వసూలు చేయాలి. సంఘ నిధులు రూ 10 లక్షలపైన ఉన్నట్లైతే అప్పుపై వడ్డీ 12% వసూలు చేయాలి. సంఘ నిధులు రూ 75 లక్షలపైన ఉన్నట్లైతే అప్పుపై వడ్డీ 9% వసూలు చేయాలి.

2024-25లో 216 సంఘాలు సభ్యులు తీసుకునే అప్పుపై 12% వడ్డీని వసూలు చేయగా, 2025-26లో 217 సంఘాలు 12% వడ్డీని వసూలు చేస్తున్నాయి. 2024-25లో 120 సంఘాలు 9% వడ్డీని వసూలు చేయగా, 2025-26లో 136 సంఘాలు సభ్యులు తీసుకునే అప్పుపై 9% వడ్డీని వసూలు చేస్తున్నాయి.

| అప్పుపై వడ్డీ శాతం | 2024-25 | | | | | | | 2025-26 | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | సంఘాలు | సభ్యులు | బోనస్ శాతం | | | | | సంఘాలు | సభ్యులు | బోనస్ శాతం | | | | |
| | | | 0 | 1-5 | 6-8 | 9-11 | 12 | | | 0 | 1-5 | 6-8 | 9-11 | 12 |
| *1* | *2* | *3* | *4* | *5* | *6* | *7* | *8* | *9* | *10* | *11* | *12* | *13* | *14* | *15* |
| 18% | 8 | 1,896 | 4 | 1 | 3 | 0 | 0 | 10 | 2,357 | 4 | 1 | 4 | 1 | 0 |
| 12% | 216 | 89,751 | 32 | 97 | 81 | 4 | 2 | 217 | 86,236 | 32 | 128 | 53 | 3 | 1 |
| 9% | 120 | 64,642 | 3 | 73 | 38 | 6 | 0 | 136 | 69,542 | 5 | 108 | 23 | 0 | 0 |
| మొత్తం | **344** | **1,56,289** | **39** | **171** | **122** | **10** | **2** | **363** | **1,58,135** | **41** | **237** | **80** | **4** | **1** |

## 3. పొదుపు సమితులు సభ్య సంఘాలకు ఇచ్చిన నియమిత పొదుపులపై వడ్డీ వివరాలు

2024-25లో 31మహిళా పొదుపు సమితులకుగాను 13 సమితులు మిగులును ఆర్జించినాయి. 18 సమితులు లోటుకు గురైనాయి. 31 సమితులు తమ సభ్య సంఘాలకు నియమిత పొదుపులపై వడ్డీని ఇచ్చినాయి. 18 సమితులు తమ సభ్యసంఘాలకు నియమిత పొదుపులపై వడ్డీని ఇస్తూనే లోటుకు గురైనవి. 2025-26లో 33 సమితులకుగాను 25 సమితులు మిగులును ఆర్జించినాయి. 8 సమితులు లోటుకు గురైనాయి. 33 సమితులు తమ సభ్యసంఘాలకు 2 శాతానికి తగ్గకుండా 12 శాతానికి మించకుండా నియమిత పొదుపులపై వడ్డీని ఇచ్చినాయి.

| అప్పుపై వడ్డీ శాతం | మొత్తం సమితులు | 2024-25 | | | | | మొత్తం సమితులు | 2025-26 | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | నియమిత పొదుపులపై వడ్డీ ఇచ్చిన సమితులు | వడ్డీ శాతం | | | | | నియమిత పొదుపులపై వడ్డీ ఇచ్చిన సమితులు | వడ్డీ శాతం | | | |
| | | | 2-3 | 4-6 | 7-9 | 10-12 | | | 2-3 | 4-6 | 7-9 | 10-12 |
| *1* | *2* | *3* | *4* | *5* | *6* | *7* | *8* | *9* | *10* | *11* | *12* | *13* |
| 11% | 31 | 31 | 13 | 6 | 10 | 2 | 33 | 33 | 14 | 8 | 8 | 3 |

సభ్యసంఘాలు అప్పు తీసుకున్నపుడు సమితులు 11% వడ్డీ వసూలు చేస్తున్నాయి. కాగా 2025-26లో ప్రతి సమితి సంఘాలకు చెల్లించిన నియమిత పొదుపులపై వడ్డీ మరియు సంఘాల నుండి సమితి తీసుకుంటున్న అంతర్గత ఆడిట్ రుసుం వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

| క్ర సం | సమితి పేరు | నియమిత పొదుపులపై వడ్డీ | శాతం | ఆడిట్ రుసుం రూ | క్ర సం | సమితి పేరు | నియమిత పొదుపులపై వడ్డీ | శాతం | ఆడిట్ రుసుం రూ |
|---|---|---|---|---|---|---|---|---|---|
| *1* | *2* | *3* | *4* | *5* | *1* | *2* | *3* | *4* | *5* |
| 1 | ముల్కనూరు | 3,80,583 | 7.2 | 1.5 | 18 | వరంగల్ | 1,49,825 | 2.9 | 2.5 |
| 2 | ములుకనూరు | 4,13,825 | 6.2 | 1 | 19 | ఎల్కతుర్తి | 53,151 | 2 | 3 |
| 3 | ఊకల్ | 5,59,963 | 10.4 | 1 | 20 | కోహెడ | 81,298 | 2.3 | 2 |
| 4 | పోరండ్ల | 70,155 | 2 | 3 | 21 | వర్ధన్నపేట | 1,69,287 | 6.6 | 3 |
| 5 | నర్సంపేట-1 | 2,88,640 | 6 | 2 | 22 | సిద్ధిపేట-2 | 71,505 | 2 | 3 |
| 6 | హుజురాబాద్-1 | 7,08,594 | 7.3 | 1.5 | 23 | నర్సంపేట-2 | 8,33,525 | 7.5 | 1 |
| 7 | కొత్తపల్లి-1 | 2,17,797 | 4.4 | 1.5 | 24 | హుజురాబాద్-2 | 3,66,564 | 5.8 | 2 |
| 8 | బొల్లికుంట | 1,93,652 | 3.7 | 3 | 25 | కొత్తకొండ | 1,41,786 | 2.8 | 1 |
| 9 | తిమ్మాపూర్ | 2,83,923 | 4.7 | 1 | 26 | కొత్తపల్లి-2 | 2,51,976 | 4.6 | 2.5 |
| 10 | మందపల్లి | 8,15,789 | 10 | 0 | 27 | చెల్పూర్ | 3,31,554 | 7.3 | 2 |
| 11 | మడికొండ-1 | 1,01,887 | 3 | 3 | 28 | నుస్తులాపూర్ | 59,725 | 2 | 3 |
| 12 | సిద్ధిపేట -1 | 63,730 | 2 | 3 | 29 | వనమాలకనపర్తి | 3,52,308 | 8.4 | 1 |
| 13 | రాజగోపాల్‌పేట | 55,182 | 2 | 3 | 30 | లక్నేపల్లి | 3,36,445 | 7 | 1 |
| 14 | హుస్నాబాద్-1 | 86,129 | 2 | 2 | 31 | సిద్ధిపేట-3 | 2,22,528 | 7.4 | 3 |
| 15 | సైదాపూర్ | 26,487 | 2 | 3 | 32 | మడికొండ-2 | 1,10,124 | 4.2 | 3 |
| 16 | శంకరపట్నం | 67,271 | 2 | 3 | 33 | హుస్నాబాద్-2 | 4,05,626 | 11.3 | 2 |
| 17 | హసన్‌పర్తి | 2,55,999 | 6.2 | 3 | | | | | |

మందపల్లి మహిళా పొదుపు సమితి సంఘాల నుండి అంతర్గత ఆడిట్ రుసుమును తీసుకోవడం లేదు.

సభ్యసంఘాలకు 2శాతం నియమిత పొదుపులపై వడ్డీని చెల్లిస్తూ, లోటుకు గురైన సమితుల వివరాలు కింది విధంగా ఉన్నాయి:

| క్ర సం | సమితి పేరు | లోటు రూ | క్ర సం | సమితి పేరు | లోటు రూ |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 1 | 2 | 3 |
| 1 | పోరండ్ల | 92,889 | 5 | సైదాపూర్ | 1,17,547 |
| 2 | మడికొండ-1 | 63,238 | 6 | శంకరపట్నం | 2,05,893 |
| 3 | సిద్ధిపేట-1 | 73,772 | 7 | ఎల్కతుర్తి | 77,095 |
| 4 | రాజ్‌గోపాల్‌పేట | 80,398 | 8 | నుస్తులాపూర్ | 85,845 |

## 4. సామూహిక నిధి పథకాలు

ఒక వ్యక్తికి ఎదురయ్యే ఆర్థిక భారాన్ని సమిష్టిగా పూరించడమే సామూహిక నిధి పథక భావన. స్వకృషి మహిళా పొదుపు సంఘాలలో సభ్యుల నిధులు పెరుగుతున్నందున అప్పు అర్హతలు కూడా పెరుగుతున్నాయి. అప్పు తీసుకున్న సభ్యురాలు తిరిగి అప్పును పూర్తిగా చెల్లించకముందే మరణించిన సందర్భంలో అప్పు భారం కుటుంబ సభ్యులపై, బృంద సభ్యులపై పడకుండా, సంఘానికి రానిబాకీలు ఏర్పడకుండా ఉండటానికి సంఘాలు సామూహిక నిధి పథకాలను సమితుల ద్వారా నిర్వహించుకుంటున్నాయి. అవి:

- అభయనిధి పథకం
- సామూహిక నిధి పథకం - 1
- మార్గదర్శకుల సామూహిక నిధి పథకం

### 4.1 అభయనిధి పథకం

1999లో అభయనిధి పథకాన్ని మహిళా పొదుపు సంఘాలు ప్రారంభించుకున్నాయి. అభయనిధి పథక నియమాలకు లోబడి సమితులు ఈ పథకాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ పథకం స్వయంపోషకత్వం పొందాలంటే అభయనిధి అమలులో ఉన్న సమితులలో సభ్యసంఘాలన్నీ ఈ పథకాన్ని అమలు చేయాలి. సంఘాలలో అర్హత కలిగిన సభ్యులందరినీ ఈ పథకంలో తప్పకుండా చేర్పించాలి.




*తిమ్మాపూర్ మహిళా సమితి పరిధిలోని పెన్షన్‌పురం-2 సంఘంలో అభయనిధి విపత్సహాయం అందజేస్తున్న సమితి, సంఘాల ప్రతినిధులు*

31 మార్చి 2026నాటికి 33 మహిళా పొదుపు సమితులకుగాను 33 పొదుపు సమితులు ఈ పథకాన్ని అమలు చేసుకుంటున్నాయి. వీటిలో 363 సంఘాలు ఉండగా 362 సంఘాలు ఈ పథకాన్ని అమలు చేసుకుంటున్నాయి. పథకాన్ని అమలు చేసుకుంటున్న సంఘాలలో 1,57,835 సభ్యులు ఉండగా 1,49,197 సభ్యులు ఈ పథకంలో పాల్గొన్నారు.

31 మార్చి 2026నాటికి అభయనిధి పథకం అమలు చేసుకుంటున్న 33 పొదుపు సమితులలో రూ 8,55,95,510లు అభయనిధి నిక్షేపాలుగా ఉన్నాయి. అదేవిధంగా రూ 9,94,98,219లు విపత్సహాయనిధి కలదు. 2025-26లో 256 సంఘాల నుండి 474 సభ్యులు మరణించగా రూ 47,40,000ల విపత్సహాయాన్ని మరణించిన సభ్యుల నామినీలకు అందచేశారు.

### 4.2 సామూహిక నిధి పథకం - 1

కొన్ని మహిళా పొదుపు సమితులలో సమితి నిర్వహించే అభయనిధి పథకం ద్వారా మాత్రమే విపత్సహాయం అందుతున్నది. సభ్యురాలు తీసుకుంటున్న అప్పు మొత్తంతో పోల్చితే విపత్సహాయం తక్కువగా ఉంది. అందువల్ల సంఘానికి రానిబాకీలు ఏర్పడే అవకాశం ఉంది. ఈ పరిస్థితిని అధిగమించడానికి మరొక సామూహిక నిధి పథకాన్ని కూడా నిర్వహించుకుంటే బాగుంటుందనే ఉద్దేశంతో అక్టోబర్ 2004 నుండి డిసెంబర్ 2009 వరకు సామూహిక నిధి పథకాన్ని భారతీయ జీవిత భీమా సంస్థతో కలిసి సమితులు నిర్వహించుకున్నాయి.



*వనమాలకనపర్తి మహిళా సమితి పరిధిలోని వనమాలకనపర్తి సంఘంలో సామూహిక నిధి పథకం-1 క్లేం అందజేస్తున్న సమితి, సంఘాల ప్రతినిధులు*

2010 సంవత్సరం నుండి (1 జనవరి నుండి 31 డిసెంబర్ వరకు) మహిళా పొదుపు సమితులు సభ్యుల కొరకు ఈ పథకాన్ని సహవికాసతో కలసి నిర్వహించుకుంటున్నాయి. 2025లో 31 మహిళా పొదుపు సమితుల పరిధిలోని సభ్యసంఘాల సభ్యులు 1,53,900 ఈ పథకంలో పాల్గొన్నారు. వీరు ఒక్క సభ్యురాలికి రూ 160ల చొప్పున రూ 2,46,24,000ల ప్రీమియం చెల్లించారు. పాల్గొన్న సభ్యులలో 428 సభ్యులు మరణించారు. మరణించిన సభ్యుల ఒక్కరికి రూ 50,000ల చొప్పున నామినీలకు చెల్లించవలసిన హామీ మొత్తం రూ 2,14,00,000లను సహకార వికాస సంస్థ ఆయా సమితులకు అందించింది.

సంఘాల పాలకవర్గ సభ్యులు అభయనిధి, సామూహిక నిధి -1 పథకాలలో సభ్యులను చేర్పించేటప్పుడు సభ్యుల వయస్సు, ఆరోగ్య పరిస్థితిని ఖచ్చితంగా నిర్ధారణ చేసుకోవాలి. సామూహిక నిధి పథకాన్ని సక్రమంగా వినియోగించుకొనకపోతే ఆ ప్రభావం ఆ ఒక్క సమితి మీద మాత్రమే కాక, స్వకృషి ఉద్యమం మీద ఉంటుంది. అందువల్ల ఈ పథకాన్ని దీర్ఘకాలంగా వినియోగించుకోవాలంటే సంఘాల పాలకవర్గ సభ్యులు పథక అమలులో నిష్పక్షపాతంగా, ఖచ్చితంగా వ్యవహరించాలి.

### 4.3 మార్గదర్శకుల సామూహిక నిధి పథకం

2016 సంవత్సరం నుండి (1 జనవరి నుండి 31 డిసెంబర్ వరకు) మహిళా పొదుపు సమితులు మార్గదర్శకుల కొరకు ఈ పథకాన్ని సహవికాసతో కలసి నిర్వహించుకుంటున్నాయి. 2025లో 31 మహిళా పొదుపు సమితుల పరిధిలోని సభ్యసంఘాల మార్గదర్శకులు 6,134 ఈ పథకంలో పాల్గొన్నారు. వీరు ఒక్క మార్గదర్శకురాలికి రూ 250ల చొప్పున రూ 15,33,500ల ప్రీమియం చెల్లించారు. పాల్గొన్న వారిలో 148 మార్గదర్శకులు మరణించారు. మరణించిన మార్గదర్శకుల ఒక్కరికి రూ 12,000ల చొప్పున నామినీలకు చెల్లించవలసిన హామీ మొత్తం రూ 17,76,000లను సహకార వికాస సంస్థ ఆయా సమితులకు అందించింది.

## 5. బ్యాంకులలో పొదుపు సమితుల నిక్షేపాలు, మిగులు నిధులు

సంఘాలు సభ్యులకు అప్పులు ఇవ్వగా మిగిలిన నిధులను సమితులు బ్యాంకులలో నిర్ణీత నిక్షేపాలుగా పెడుతున్నాయి. 31 మార్చి 2026నాటికి వివిధ బ్యాంకులలో రూ 57,55,347లు నిర్ణీత నిక్షేపాలుగా ఉన్నాయి. ఇవి ఇలా ఉండగా వివిధ బ్యాంకులలో సాధారణ ఖాతాలలో రూ 2,79,78,127లు, చేతిలో ముగింపు నగదు నిల్వలు ఏమీ లేవు. అంటే 31 మార్చి 2026నాటికి పొదుపు సంఘాల సభ్యులు ప్రత్యక్షంగా వినియోగించుకోనటువంటి మొత్తం నిధులు రూ 3,37,33,474లు ఉన్నాయి. ఇంత పెద్ద మొత్తంలో బ్యాంకులలో నిర్ణీత నిక్షేపాల రూపంలో ఉన్న మిగులు నిధులను పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతీ పొదుపు సమితికి ఉన్నది. ఇందుకై అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవలసి ఉంది. ఇందుకై ప్రతీ పొదుపు సమితి తాము ఏ బ్యాంకుల ద్వారా లావాదేవీలను నిర్వహిస్తున్నదో ఆ బ్యాంకు ఖాతాలను, ఆ బ్యాంకులలో పెట్టిన నిర్ణీత నిక్షేపాలను వ్యూ ఆప్షన్ ద్వారా ఏ రోజుకారోజు సరిచూసుకోవలసి ఉంటుంది. ఈ విషయంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా పెద్ద మొత్తంలో ప్రోగైన మిగులు నిధులు అపహరణ జరిగే అవకాశం ఉన్నది. కాబట్టి ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్ వ్యూ ఆప్షన్‌ను ప్రతీ పొదుపు సమితి ఏర్పాటు చేసుకొని మిగులు నిధులను పరిరక్షించుకోవాలి.

## 6. మహిళా పొదుపు సమితుల నెలవారీ ఆడిట్ సేవ

సంఘాలకు సమితి అందించే సేవలలో నెలవారీ ఆడిట్ సేవ అతి ముఖ్యమైనది. సంఘాల నిధులను మరియు లెక్కలను ఎప్పటికప్పుడు క్రమబద్ధంగా నిర్వహించుటకు సమితి చేసే నెలవారీ ఆడిట్ తోడ్పడుతుంది. ఈ ఆడిట్ కేవలం సంఘ లెక్కల పుస్తకాలకే పరిమితం కాకూడదు. అప్పుదారుల వద్దకు వెళ్ళి అప్పుల తనిఖీ చేయాలి. దరఖాస్తు చేసుకున్నవారే అప్పును వినియోగించుకుంటున్నదీ లేనిదీ పరిశీలించాలి. కనీసం సంవత్సరానికి ఒక్కసారైనా సభ్యులందరి పాసుపుస్తకాలను సమితి ఆడిటర్ ఆడిట్‌లో పరిశీలించాలి. దీనివల్ల సభ్యురాలు అప్పు తీసుకోకుండా సంఘ లెక్కల పుస్తకాలలో ఏమైనా బినామీ అప్పులు నమోదైనట్లైతే తెలుస్తుంది. పాలకవర్గ సభ్యులుగా కొనసాగుతున్న సభ్యులు తాము గతనెలలో ఏయే సభ్యులకు ఎంత అప్పు మంజూరీ చేసినది గుర్తుంచుకొని ఆయా సభ్యులకు తాము మంజూరీ చేసిన అప్పు మొత్తం కంటే తక్కువ మొత్తం పంపిణీ అయినదీ లేనిదీ సభ్యులను అడిగి తెలుసుకోవాలి. తద్వారా సంఘ గణకులు బినామీ అప్పులు తీసుకున్నదీ లేనిదీ తెలుస్తుంది. ఈ విధంగా పాలకవర్గ సభ్యులు సోషల్ ఆడిట్ చేయాలి. ఈ ఆడిట్ ద్వారా సంఘ లెక్కల నిర్వహణలో, పరిపాలనలో జరిగిన దోషాలను, మోసాలను, తిరిగి తీసుకున్న వాపస్ వెళ్ళిన సభ్యుల వివరాలను, ఏయే పద్ధతులకు భిన్నంగా సంఘాలు వ్యవహరిస్తున్నాయో ఆ సమాచారాన్ని గుర్తించి, సంఘ పాలకవర్గానికి నివేదిక ద్వారా సమితి అందిస్తూ, తగు సలహా సూచనలను ఇస్తుంది. ఈ నివేదికలో సమితి ఆడిటర్ తాను గమనించిన అంశాలను నిర్భయంగా, నిర్మొహమాటంగా పొందుపరచాలి. సమితి అందించిన ఈ నివేదికపై సంఘ పాలకవర్గం తమ నెలవారీ పాలకవర్గ సమావేశములో చర్చించి, జరిగిన పొరపాట్లను సవరించుకొని సమితికి అనువర్తన నివేదికను పంపించాలి. సమితి ఆడిటర్ తన నైపుణ్యాన్ని పెంపొందించుకొని నాణ్యమైన ఆడిట్ చేసినట్లైతేనే సంఘాలు ఎక్కువకాలం పటిష్టవంతంగా నడిచి సభ్యులకు సమర్థవంతమైన సేవలను అందిస్తాయి.

## 7. సహవికాస ఆడిట్ సేవ

### 7.1. నెలవారీ సమితి ఆడిట్

33 మహిళా పొదుపు సమితుల లెక్కలను సహవికాస నెలవారీ ఆడిట్ చేసి, ఆడిట్ నివేదికలను సమితి పాలకవర్గ సమావేశాలకు ముందే అందచేస్తున్నది. సహవికాస అందించే ఈ నివేదికపై సమితి పాలకవర్గం తమ నెలవారీ పాలకవర్గ సమావేశములో చర్చించి, జరిగిన పొరపాట్లను సవరించుకొని సహవికాసకు అనువర్తన నివేదికను పంపించాలి. నెలవారీ ఆడిట్ నివేదికలలో

సహవికాస పొందుపరిచిన అంశాలలో కొన్నింటిని కొన్ని సమితులు తమ లెక్కల పుస్తకాలలో సవరించుకొనలేదు. సవరించుకోని అంశాలు కింది విధంగా ఉన్నాయి:

7.1.1 కొన్ని సమితులలో సంఘాలు సమితితో జరిపిన లావాదేవీలను సంఘ పాసుపుస్తకాలలో ఎప్పటికప్పుడు నమోదు చేయడం లేదు.

7.1.2 ఎక్కువ సమితులలో ఆస్తుల రిజిష్టర్‌ను సక్రమంగా నిర్వహించడం లేదు.

7.1.3 కొన్ని సంఘాల, సమితుల గణకుల వ్యక్తిగత పూచీకత్తు, జామీను పత్రాలు సక్రమంగా నిర్వహించడం లేదు.

7.1.4 కొన్ని సమితులలో అభయనిధి విపత్సహాయ హామీ చెల్లింపు సందర్భంలో విచారణ నివేదికను నిర్వహించడం లేదు.

7.1.5 కొన్ని సమితులలో సంఘాల ఆథరైజ్డ్ సిగ్నటరీస్ యొక్క నమూనా సంతకాల రిజిష్టర్‌ను నిర్వహించడం లేదు.

7.1.6 సమితి వార్షిక మహాసభకు పూర్తిగా 5 రోజుల ముందు అధ్యక్షుల, ఉపాధ్యక్షుల స్థానాలకు నామినేషన్స్ వేయవలసి ఉండగా ఉపాధ్యక్షుల స్థానానికి సైదాపూర్, నుస్తులాపూర్, శంకరపట్నం, వర్ధన్నపేట సమితులు నామినేషన్స్ వేయలేదు.

7.1.7 కొన్ని సంఘాల, సమితుల వార్షిక నివేదికలలో పూర్తి సమాచారాన్ని ఇవ్వడం లేదు. ఇచ్చిన సమాచారంలో సరైన సమాచారం ఉండటం లేదు. పొరపాట్లు ఉంటున్నాయి.

7.1.8 సహవికాస చేసిన అంతర్గత ఆడిట్ నివేదికలకు ఎక్కువ సమితులు అనువర్తన నివేదికలు పంపించడం లేదు.

7.1.9 ఊకల్ సమితి పరిధిలోని ఎల్గూర్‌రంగంపేట, వర్ధన్నపేట సమితి పరిధిలోని తిడుగు సంఘం సభ్యులతో లావాదేవీలు నిర్వహించుకోవడం లేదు.

7.1.10 కొన్ని సమితులలో సంఘాల అంతర్గత ఆడిట్‌లో భాగంగా సభ్యుల పొదుపుల ఆవర్జాలను ఏనెలకానెల ఆడిట్ చేయడం లేదు.

7.1.11 వరంగల్, వర్ధన్నపేట సమితుల పరిధిలోని కొన్ని సంఘాలు ఎక్కువ బకాయిశాతం ఉంటున్నాయి.

7.1.12 కొన్ని సమితులలో ఉన్న అభయనిధి నిక్షేపాలు, సంఘాలలో ఉన్న అభయనిధి నిక్షేపాలు సమానంగా ఉన్నప్పటికి సమితిలో ఉన్న అభయనిధి సభ్యత్వ నమోదు రిజిస్టర్‌లో ఉన్న సభ్యుల పేర్లకు, సంఘంలో ఉన్న అభయనిధి సభ్యత్వ నమోదు రిజిస్టర్‌లో ఉన్న సభ్యుల పేర్లకు తేడాలు ఉంటున్నాయి.

7.1.13 కొన్ని సమితులలో సిసి కెమెరాలను ఇంకనూ ఏర్పాటు చేసుకోలేదు.

7.1.14 కొన్ని సమితులలో బ్యాంకు ఖాతాలకు సంబంధించి ఆథరైజ్డ్ సిగ్నటరీస్‌ను జూలై మాసంలో మార్చవలసి ఉండగా మార్చుకోవడం లేదు.

### 7.2. సంఘాల టెస్ట్‌చెక్

22 పొదుపు సమితుల పరిధిలోని 107 సంఘాలను సహవికాస టెస్ట్ చెక్ చేసింది. ఈ టెస్ట్ చెక్‌లలో గమనించిన అంశాలు కింది విధంగా ఉన్నాయి.

7.2.1. సభ్యుల పాస్‌పుస్తకాలు సంఘంలో ఉంటున్నాయి.

7.2.2. కొన్ని సంఘాలలో మంజూరీ అయిన, ఇచ్చిన అప్పులను మినిట్స్‌లో రాయడం లేదు. అలాగే అప్పు దరఖాస్తులు, ప్రామిసరీ నోట్లపై దిద్దుల్లు, కొట్టివేతలు ఉంటున్నాయి.

7.2.3 సహవికాస ద్వారా కంప్యూటర్ లెక్కలపై శిక్షణ పొందినప్పటికి చాలా సంఘాలలో పాలకవర్గ సభ్యులు మంజూరీ చేసిన అప్పులను సంఘ అధ్యక్షులు / పర్యవేక్షకులు కంప్యూటర్‌లో ఆమోదించడం లేదు.

7.2.4 కొన్ని సంఘాలలోని సభ్యులు, పాలకవర్గ సభ్యులు సంఘాలలో జరిగిన నగదు అపహరణల సమాచారం తమకు తెలిసినప్పటికి సమితి, సహవికాస దృష్టికి తీసుకొనిరావడం లేదు.

7.2.5. సంఘంలో రోజువారీగా జరిగిన లావాదేవీలకు సంబంధించిన పట్టికలను ప్రింట్ తీయడం లేదు.

7.2.6. సంఘ నోటీస్ బోర్డ్‌పైన బకాయిదారుల సమాచారం, ఇతరత్రా సమాచారం ఉండడం లేదు.

7.2.7. సమితి గణకులు అంతర్గత ఆడిట్‌లో అన్ని అంశాలను పూర్తి స్థాయిలో పరిశీలించడం లేదు. అలాగే కొన్ని సమితుల పరిధిలో ఆడిట్ నివేదికలను సంఘాలకు పంపించడం లేదు.

7.2.8. కొన్ని సంఘాలలో గ్రామంలో లేని సభ్యులు బృందాలలో కొనసాగుతున్నారు. వీరిని తప్పనిసరిగా "0" గ్రూప్ కి మార్చాలి.

7.2.9. కొన్ని సంఘాలలో సభ్యత్వ నమోదు పుస్తకాలు, ప్రవేశ దరఖాస్తులు, బృంద సమావేశ మినిట్స్ పుస్తకాలు, వాపస్ వెళ్ళిన సభ్యుల రిజిష్టర్, అభయనిధి పథక రిజిష్టర్‌లను నిర్వహించడం లేదు.

7.2.10. కొన్ని సంఘాలలో వార్షిక మహాసభ మినిట్స్ రాయడం లేదు.

7.2.11. సభ్యులు మార్గదర్శకులు అయ్యేలోపు వారికి ఉన్న అప్పు నిల్వను పొదుపు నిల్వలో 85శాతం మించకుండా చూసుకోవలసి ఉండగా చూసుకోవడం లేదు.

7.2.12. సభ్యుల పొదుపు నిల్వలలో 85 శాతంకు మించి అప్పు నిల్వలు ఉన్నప్పటికి '0' గ్రూపులోకి వారిని బదిలీ చేస్తున్నారు.

7.2.13. కొన్ని సమితుల పరిధిలోని కొన్ని సంఘాలలో సభ్యుల నమూనా సంతకాల రిజిష్టర్‌ను నిర్వహించడం లేదు.

7.2.14. కొన్ని సంఘాలలో బృంద సభ్యులు బకాయి ఉండగానే అప్పుల మంజూరీ, పంపిణీ జరుగుతుంది.

7.2.15. శాసనాత్మక ఆడిట్ రిపోర్టులు సంఘాలలో ఉండడం లేదు.

7.2.16. సంఘాలకు, సమితికి సంబంధించిన అన్ని రకాల పత్రాలు, పట్టికలు, పుస్తకాలు సక్రమంగా ఫైలింగ్ చేయడం లేదు.

7.2.17. కొన్ని సంఘాల పాలకవర్గ సమావేశాలలో మినిట్స్, లెక్కల పట్టికలను ఇవ్వడం లేదు.

7.2.18. కొన్ని సంఘాలు సమితికి ఆడిట్ రిపోర్టుల అనువర్తన నివేదికలను పంపించడం లేదు.

7.2.19. కొన్ని సంఘాలలో అప్పు సిఫారసు కొరకు బృంద సమావేశాలు జరగడం లేదు.

7.2.20. కొన్ని సంఘాలలో 12 మంది పాలకవర్గ సభ్యులు ఉండవలసి ఉండగా కొన్ని సంఘాలలో తక్కువగా ఉంటున్నారు.

7.2.21. కొన్ని సంఘాలలోని సభ్యులు ప్రత్యేక అప్పు కిస్తులను నిర్ణయించిన కిస్తుల ప్రకారం చెల్లించడం లేదు.

7.2.22. ఎక్కువ సంఘాలలో అభయనిధి నిక్షేపాలు సంఘానికి, సమితికి తేడాలు ఉంటున్నవి. వీటిని సంఘాల, సమితి గణకులు ఏనెలకానెల సరిచూసుకోవడం లేదు.

7.2.23. కొన్ని సంఘాలలో అప్పు బకాయిదారులు గత కొన్ని సంవత్సరాల నుండి బకాయిదారులుగానే కొనసాగుతున్నారు.

7.2.24. కొన్ని సంఘాలలో రావలసిన, చెల్లించవలసిన అడ్వాన్సులు గత కొన్ని సంవత్సరాలుగా ఉంటున్నవి.

7.2.25. కొన్ని సంఘాలలో అప్పు దరఖాస్తులపై సభ్యుల సెల్ నెంబరు రాయడం లేదు.

7.2.26. కొన్ని సంఘాల వార్షిక నివేదికలో అంచనా ఆదాయ వ్యయాలతో వాస్తవ ఆదాయ, వ్యయాల పోలిక ఇవ్వడం లేదు. అలాగే సంఘ పాలకవర్గం చేసిన ముఖ్య తీర్మాణాలను వార్షిక నివేదికలో ఇవ్వడం లేదు.

7.2.27. ఎక్కువ సంఘాలలో రాబోయే సంవత్సరానికి అంచనా, కార్య, విత్త ప్రణాళికలను సభ్యుల ఓటు హక్కు జాబితా, పాలకవర్గ పదవికి అర్హతగల జాబితాలను సంఘ పాలకవర్గం తయారుచేయడం లేదు.

7.2.28. కొన్ని సంఘాలలో చెల్లింపు పత్రాలు, అప్పుదరఖాస్తులు, ప్రామిసరీ నోట్లపైన సభ్యుల వేలిముద్రలు వేసినప్పుడు సంబంధిత సభ్యుల పేర్లు రాయటం లేదు.

7.2.29. కొన్ని సంఘాలలో సమితిలో చేసిన తీర్మాణాలను సంఘ మినిట్స్‌లో రాయటం లేదు.

7.2.30. కొన్ని సమితులలోని కొన్ని సంఘాలలో మ్యానువల్ జమ రశీదు పుస్తకాలను సమితి ఆడిటర్ ఆడిట్‌లో పరిశీలించటం లేదు.

7.2.31. కొన్ని సంఘాలలో మంజూరీ అయిన, ఇచ్చిన అప్పులను మినిట్స్‌లో రాయడం లేదు.

7.2.32. కొన్ని సంఘాల వార్షిక నివేదికలలో పూర్తి సమాచారాన్ని ఇవ్వడం లేదు. ఇచ్చిన సమాచారంలో సరైన సమాచారం ఉండడం లేదు.

7.2.33. కొన్ని సంఘాలలో లాకర్లను, సిసి కెమెరాలను ఇంకనూ ఏర్పాటు చేసుకోలేదు.

7.2.34 కొన్ని సంఘాలలో 4కు మించి పాలకవర్గ సభ్యుల స్థానాలకు నామినేషన్లు వచ్చినపుడు ఎన్నికలు నిర్వహించుకోవలసి ఉండగా నిర్వహించడం లేదు.

## 8. సంఘాల రోజువారీ పర్యవేక్షణ

సంఘాల వయసు పెరిగే కొద్ది సభ్యులు, నిధులు పెరుగుతున్నాయి. పెరుగుతున్న నిధులను కాపాడుతూ సభ్యులకు సమర్థవంతమైన సేవలు అందించాలంటే సంఘాలలో గతంలోకంటె మెరుగైన రోజువారీ పర్యవేక్షణ తప్పనిసరిగా జరగాలి. సంఘాలలో పర్యవేక్షణ చేయగలిగిన వారినే సంఘ పాలకవర్గం పర్యవేక్షకులుగా ఎన్నుకోవాలి. పర్యవేక్షకులకు సంఘ లెక్కలను పర్యవేక్షించగలిగే కనీస చదువు ఉండాలి. సంఘ పర్యవేక్షకులు పాలకవర్గానికి జవాబుదారి. అలాగే సంఘ పాలకవర్గం సభ్యులకు జవాబుదారి. కాబట్టి సభ్యుల నిధులను కాపాడే క్రమంలో సంఘ పాలకవర్గం చొరవ తీసుకొని సంఘ పర్యవేక్షకులు పనిచేసేలా చూడాలి.

సంఘంలో లావాదేవీలు జరిగే రోజులలో సంఘ పర్యవేక్షకులు తప్పనిసరిగా సంఘానికి వెళ్ళి ఆ రోజు జరిగిన లావాదేవీలను పరిశీలించి, ముగింపు నగదు నిల్వను ధృవీకరిస్తూ దిన పుస్తకంలో డినామినేషన్ వేసి సంతకం చేయాలి. సంఘాలకు పర్యవేక్షకులు తప్పనిసరిగా సమయాన్ని కేటాయించాలి. సంఘం సమితితో జరిపే లావాదేవీలను సరిచూసుకోవాలి. ఈ లావాదేవీలను సంఘ పాస్ పుస్తకంలో నమోదు చేయించుకోవాలి. సమితి పాలకవర్గ సమావేశంలో పాల్గొని సమితిలో చేసే తీర్మాణాలను సంఘంలో అమలు అగునట్లు చూడాలి. గణకులు చేసే పనిని పర్యవేక్షణ చేయగలిగే విధంగా పర్యవేక్షకులు తయారుకావాలి. ఇందుకై పర్యవేక్షకులు తమ స్థోమతను, నైపుణ్యాన్ని పెంచుకొని సంఘ పర్యవేక్షణను సమర్థవంతంగా చేస్తారని సహవికాస ఆశిస్తున్నది.

**సమితి పర్యవేక్షణ:**

సంఘాలలో, సమితులలో పెరుగుతున్న నిధులను కాపాడుటకు మెరుగైన రోజువారీ పర్యవేక్షణ తప్పనిసరి. సమితి పర్యవేక్షకులకు సమితి లెక్కలను పర్యవేక్షించగలిగే కనీస చదువు వుండాలి. సమితి లావాదేవీలు జరిగే రోజులలో సమితి పర్యవేక్షకులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలి. సమితి పర్యవేక్షకులు తమ పర్యవేక్షణలో సమితి బ్యాంకుతో జరిపే లావాదేవీలను నేరుగా పరిశీలించాలి. సమితి నగదు పుస్తకంలోని బ్యాంకు నిల్వతో బ్యాంకు పాస్‌పుస్తకాన్ని, బ్యాంకు స్టేట్‌మెంట్‌ను ఏనెలకానెల

సరిచూసుకోవాలి. బ్యాంకులలో పెట్టిన నిర్ణీత నిక్షేపాలను ఏనెలకానెల సరిచూసుకోవాలి. సంఘాల నెలవారీ పాలకవర్గ సమావేశాలకు హాజరు కావాలి. సంఘాల పాలకవర్గ సమావేశాలకు హాజరై సంఘాలు సమితితో జరిపిన లావాదేవీలను పరిశీలించాలి. సహవికాసలో జరిగే సమితి అధ్యక్షుల, పర్యవేక్షకుల, గణకుల కార్యశాలలలో పాల్గొని స్వకృషి ఉద్యమ పద్ధతులను రూపొందించాలి. ఈ పద్ధతులను సంఘాలలో అమలయ్యేటట్లు శ్రద్ధ వహించాలి.



హసన్‌పర్తి మహిళా పొదుపు సమితి సంఘాల అప్పులను కంప్యూటర్‌లో ఆమోదం తెలుపుతున్న సమితి అధ్యక్షులు

## 9. బృంద సమావేశాలు

పొదుపు సంఘాలలో సభ్యులకు అప్పు అర్హతలు పెరుగుతున్నాయి. కానీ పెరుగుతున్న అప్పు అర్హతతో సమానంగా వారి ఆర్థిక స్థోమత పెరగటంలేదు. దీని ఫలితంగా సభ్యులు తమ ఆర్థిక స్థోమతకు మించి అప్పులు తీసుకుంటున్నారు. అందువల్ల తీసుకున్న అప్పును తిరిగి చెల్లించలేక బకాయి పడుతున్నారు. ఈ వాస్తవాన్ని బృంద సభ్యులు దృష్టిలో ఉంచుకొని అప్పును సిఫారసు చేయాలి. ఈ సందర్భంలో అప్పు కోరే సభ్యురాలి ఆర్థిక స్థోమతకు మించి అప్పును సిఫారసు చేసినట్లైతే ఆ సభ్యురాలిపై మోయలేని భారాన్ని మోపినవారు అవుతారు. అట్టి అప్పును అప్పు పొందిన సభ్యురాలు తిరిగి చెల్లించలేక బకాయిపడి సంఘం నుండి వాపసు వెళ్ళే ప్రమాదం ఉంది. కాబట్టి అప్పు సిఫారసు చేసే బృంద సభ్యులు అప్పు కోరే సభ్యురాలి నిజమైన శ్రేయోభిలాషిగా సభ్యురాలి స్థోమతకు మించి అప్పును సిఫారసు చేయరాదు. బృంద సభ్యులు అప్పును సిఫారసు చేస్తున్నప్పుడు అప్పు దరఖాస్తుపై సిఫారసు సంతకాలు చేయడమే తమ బాధ్యత అని కాకుండా, సిఫారసు చేసిన అప్పును తిరిగి వసూలయ్యేలా చూడడం కూడా తమ బాధ్యతేనని గుర్తించాలి. బకాయిలను వసూలు చేయటంలో బృంద సభ్యులు, పాలకవర్గాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బకాయిల వసూలులో ఎదురవుతున్న సమస్యలను కింది విధంగా అధిగమించవచ్చు :

9.1 బృందంలో ఐదుగురు సభ్యులు లేకున్నచో పాలకవర్గం అప్పులు ఇవ్వరాదు. అప్పు దరఖాస్తు చేసే నాటికి ఆ బృంద సభ్యులలో ఎవరూ పొదుపు, అప్పు బకాయి లేరని సంఘ పాలకవర్గం నిర్ధారణ చేసుకోవాలి. అదేవిధంగా అప్పు తీసుకునే మాసంలో బృంద సభ్యులు బకాయి లేకుండా చూడాలి.

9.2 అప్పు తీసుకున్న సభ్యురాలు బకాయి పడినట్లైతే ఆ మొత్తాన్ని వసూలు చేయవలసిన బాధ్యత మొదటగా తమపై ఉందని బృంద సభ్యులు గుర్తించాలి. సభ్యురాలు తనకు అప్పు అర్హత ఉన్నదని కోరిన మొత్తాన్ని బృందం సిఫారసు చేయవలసిన అవసరం లేదు. అదేవిధంగా బృందం సిఫారసు చేసిన మొత్తాన్ని సంఘ పాలకవర్గం అప్పుగా మంజూరు చేయవలసిన అవసరం లేదు.

9.3 ప్రతినెల మంజూరి చేసిన అప్పుల జాబితాను, పంపిణీ చేసిన అప్పుల జాబితాను సంఘ కార్యాలయ నోటీసు బోర్డుపై ప్రదర్శించాలి. బకాయిపడిన సభ్యుల జాబితాను సంఘ నోటీసు బోర్డుపై మరియు గ్రామంలోని కూడలిలో అంటించాలి.

9.4 మొదటగా అప్పు బకాయిపడిన సభ్యురాలికి తదుపరి మిగిలిన నలుగురు బృంద సభ్యులకు డిమాండ్ నోటీసును జారీచేయాలి.

9.5 బృందంలోని ఒక సభ్యురాలికి అప్పును సిఫారసు చేసే సందర్భంలో మిగిలిన నలుగురు బృంద సభ్యులు అప్పు కోరే సభ్యురాలి ఆర్థికస్థోమతను, గతంలో సంఘంలో అప్పు పొంది తిరిగి చెల్లించిన తీరును పరిగణలోకి తీసుకోవాలి.

ఇందుకై అప్పు కోరే సందర్భంలో సమిష్టి బాధ్యతా బృంద సమావేశాన్ని తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి. ఈ సందర్భంలో బృంద సభ్యులందరు కలసి బృంద సమావేశ ఫోటో దిగాలి. ఆ బృంద సమావేశ ఫోటో నకలు ప్రతిని సదరు అప్పు దరఖాస్తుకు జతచేయాలి. అలాగే సాక్షుల సమక్షంలో చేసే అప్పు పంపిణీ సందర్భాన్ని కూడా సాక్షులతో ఫోటో తీసి చెల్లింపు పత్రానికి జతచేయాలి. ఈ విధంగా బృంద సమావేశాలను ఏర్పాటు చేసినట్లైతే బృంద సభ్యులు తమ బాధ్యతలను గుర్తించటం ద్వారా సంఘంలో బకాయిదారులు ఏర్పడే అవకాశం ఉండదు. అలాగే సంఘ ప్రతినిధులు బినామీ అప్పులు పొందే అవకాశం ఉండదు.

9.6 గ్రామాన్ని వదిలి పోతున్న బృంద సభ్యులు తమ బృంద బాధ్యతలను పూర్తిచేయాలి. వారు వెళ్ళిన గ్రామంలో స్వకృషి పొదుపు సంఘం ఉన్నట్లైతే అట్టి సభ్యుల ఖాతాలను వారు కోరినట్లైతే బదిలీ చేయవచ్చును. ఇందుకు ఆ రెండు సంఘాల పాలకవర్గ తీర్మానాలు తప్పనిసరి.

## 10. సంఘాలలో బకాయిల వసూళ్ళు

బకాయిలను వసూలు చేయటంలో బృంద సభ్యులు, పాలకవర్గాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. 31.03.2026నాటికి 9 సమితులలోని, 21 సంఘాలలో, 497 పొదుపు, 271 అప్పు బకాయిదారులు ఉన్నారు. బకాయిల వివరాలు కింది విధంగా ఉన్నాయి:

**31.03.2026నాటికి స్వకృషి మహిళా పొదుపు ఉద్యమ పరిధిలోని సభ్యసంఘాలలో పొదుపు, అప్పు బకాయిదారుల వివరాలు**

| క్ర సం | సమితి పేరు | సంఘాల సంఖ్య | బకాయి ఉన్న సంఘాల సంఖ్య | పొదుపు బకాయిదారులు | | అప్పు బకాయిదారులు | | క్ర సం | సమితి పేరు | సంఘాల సంఖ్య | బకాయి ఉన్న సంఘాల సంఖ్య | పొదుపు బకాయిదారులు | | అప్పు బకాయిదారులు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | | | | | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | మక్దుంపురం | 14 | - | - | - | - | - | 18 | వరంగల్ | 12 | 6 | 110 | 10,750 | 26 | 34,500 |
| 2 | ములుకనూరు | 9 | - | - | - | - | - | 19 | ఎల్కతుర్తి | 10 | - | - | - | - | - |
| 3 | ఊకల్ | 12 | - | - | - | - | - | 20 | కోహెడ | 12 | - | - | - | - | - |
| 4 | పోరండ్ల | 11 | - | - | - | - | - | 21 | వర్ధన్నపేట | 16 | 1 | 6 | 600 | 6 | 1,200 |
| 5 | నర్సంపేట 1 | 8 | - | - | - | - | - | 22 | సిద్ధిపేట 2 | 9 | - | - | - | - | - |
| 6 | హుజురాబాద్1 | 15 | 1 | 8 | 7,500 | 6 | 1,18,350 | 23 | నర్సంపేట 2 | 14 | 1 | 13 | 13,200 | 12 | 14,000 |
| 7 | కొత్తపల్లి 1 | 9 | - | - | - | - | - | 24 | హుజురాబాద్ 2 | 12 | - | - | - | - | - |
| 8 | బొల్లికుంట | 12 | - | - | - | - | - | 25 | కొత్తకొండ | 12 | - | - | - | - | - |
| 9 | తిమ్మాపూర్ | 10 | - | - | - | - | - | 26 | కొత్తపల్లి 2 | 10 | - | - | - | - | - |
| 10 | మందపల్లి | 15 | - | - | - | - | - | 27 | చెల్పూర్ | 10 | 2 | 18 | 21,600 | 16 | 1,13,000 |
| 11 | మడికొండ-1 | 10 | - | - | - | - | - | 28 | ముస్తులాపూర్ | 10 | - | - | - | - | - |
| 12 | సిద్ధిపేట 1 | 10 | - | - | - | - | - | 29 | వనమాలకనపర్తి | 9 | - | - | - | - | - |
| 13 | రాజగోపాల్‌పేట | 12 | - | - | - | - | - | 30 | లక్నేపల్లి | 8 | - | - | - | - | - |
| 14 | హుస్నాబాద్-1 | 9 | - | - | - | - | - | 31 | సిద్ధిపేట 3 | 11 | - | - | - | - | - |
| 15 | సైదాపూర్ | 8 | 2 | 30 | 5,300 | 11 | 5,400 | 32 | మడికొండ-2 | 10 | - | - | - | - | - |
| 16 | శంకరపట్నం | 12 | 6 | 264 | 26,400 | 162 | 1,12,000 | 33 | హుస్నాబాద్-2 | 8 | 1 | 32 | 3,200 | 18 | 5,000 |
| 17 | హసన్‌పర్తి | 14 | 1 | 16 | 10,900 | 14 | 25,900 | | **మొత్తం** | **363** | **21** | **497** | **99,450** | **271** | **4,29,350** |

31.03.2026నాటికి 33 సమితులలోని 363 సంఘాలకుగాను 342 సంఘాలు '0' శాతం బకాయిని సాధించినాయి. ఈ సంఘాలలోని 1,49,546 సభ్యులు 31.03.2026నాటికి బకాయి లేకుండా ఉన్నారు. 21 సంఘాలలో బకాయిదారులు ఉన్నారు. అలాగే 24 సమితులలోని అన్ని సంఘాలు అనగా 254 సంఘాలలోని 1,11,512 సభ్యులు '0' శాతం బకాయిని సాధించడం విశేషం. దీనితోపాటు 32 సమితులలోని 158 సంఘాలలో 69,543 సభ్యులు తమ పొదుపులను, అప్పు కిస్తులను, వడ్డీలను ప్రతీనెల బకాయి లేకుండా చెల్లించినారు. అలాగే సమితులలో ప్రతి నెల ప్రతీ సంఘంలో '0' బకాయి సాధిస్తున్న సమితుల వివరాలు ఈక్రింది విధంగా ఉన్నాయి.

| క్రసం. | సమితి పేరు |
|---|---|
| 1. | మక్దుంపురం |
| 2 | నర్సంపేట |
| 3. | రాజగోపాల్‌పేట |
| 4. | కొత్తకొండ |
| 5. | లక్నేపల్లి |

## 11. పొదుపు సంఘాలలో నిధుల పరిరక్షణ

సభ్యుల నిధులను కాపాడవలసిన బాధ్యత సంఘ పర్యవేక్షకులు, పాలకవర్గం, సిబ్బందిపై ఉంది. వీరు తమ బాధ్యతలను విస్మరించడం వలన సంఘాలలో నిధుల అపహరణ జరుగుతున్నది. నిధులను పరిరక్షించుకోవడం కొరకు తీసుకోవలసిన చర్యలు కింది విధంగా ఉన్నాయి:


కోహెడ మహిళా పొదుపు సమితి భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న సమితి ప్రతినిధులు

1. సంఘాలలో రోజువారీగా పర్యవేక్షణ జరగాలి.
2. ప్రతి సంఘంలో లాకర్లను, సిసి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి.
3. గ్రామంలో లేని సభ్యులను తప్పనిసరిగా "0" గ్రూపుకు బదిలీ చేయాలి.
4. గత నెలలో ఇచ్చిన అప్పులను సంఘ పాలకవర్గం తనిఖీ చేయాలి.
5. ఏనెలకానెల పాలకవర్గ సభ్యులు మంజూరీ చేసిన అప్పులను సంఘ అధ్యక్షులు కంప్యూటర్‌లో ఆమోదించాలి.
6. సభ్యులకు అప్పుల పంపిణీ పర్యవేక్షకులు, పాలకవర్గం చేతుల మీదుగానే జరగాలి.
7. సభ్యులు తాము అప్పు పొంది తోటి సభ్యులకు, పాలకవర్గ సభ్యులకు, పర్యవేక్షకులకు మరియు గణకులకు ఇవ్వకుండ, పాలకవర్గం, పర్యవేక్షకులు చూసుకోవాలి.
8. ఏనెలకానెల సంఘ లెక్కలు ఆడిట్ అయ్యేవిధంగా ఆ నివేదికపై నెలవారీ పాలకవర్గ సమావేశంలో సమీక్ష జరిగే విధంగా సంఘ ప్రతినిధులు చూసుకోవాలి.

కాబట్టి తరచుగా సభ్యుల పాసుపుస్తకాల తనిఖీ, సభ్యులు సంఘం నుండి పొందిన అప్పుల వివరాలను తెలుసుకోవడం ద్వారా నిధుల పరిరక్షణను సాధించుతాము.

**11.1. పాసు పుస్తకాల తనిఖీ కమిటీలు:**

పాసు పుస్తకాల తనిఖీ కమిటీ నేరుగా సభ్యుల వద్దకు వెళ్ళి సభ్యుల పాసు పుస్తకం, సంఘం పుస్తకాలతో పోల్చి సభ్యుల పొదుపు, అప్పు నిల్వల ఖాతాలను తనిఖీ చేయడం వలన సభ్యులు తాము సంఘంలో చేసుకున్న పొదుపులు సక్రమంగా కాపాడబడుతున్నవి అనే నమ్మకం సంఘం పట్ల కలుగుతుంది. తద్వారా సభ్యులు కూడ తాము సంఘం పట్ల బాధ్యత, క్రమశిక్షణ కలిగి ఉండే వాతావరణం ఏర్పడుతుంది. అలాగే సంఘం నుండి సభ్యులకు పంపిణీ చేసిన అప్పులు దుర్వినియోగం కాకుండా సభ్యులే సక్రమంగా వినియోగించుకున్నదీ, లేనిదీ సంఘ పాలకవర్గానికి తెలుస్తుంది. ఈ కమిటీలలోని సభ్యులు సమితి పాలకవర్గ సభ్యులై ఉండాలి.

**పాసు పుస్తకాల తనిఖీ వలన కలిగే ప్రయోజనాలు:**

1. బినామీ అప్పులకు అవకాశం ఉండదు.
2. సభ్యుల పాసు పుస్తకాలు, సంఘ లెక్కల పుస్తకాలు, గణకులు ఎప్పటికప్పుడు రాసే అవకాశం ఉంటుంది.
3. పాలకవర్గానికి సంఘ లెక్కలపై అవగాహన వస్తుంది.
4. సంఘ లెక్కల పర్యవేక్షణ మెరుగుపడుతుంది.
5. పారదర్శకంగా అప్పుల మంజూరీ, పంపిణీ జరుగుతుంది.
6. బకాయిదారులు తగ్గే అవకాశం ఉంటుంది.

అలాగే ఆడిట్ నివేదికలోని గమనించిన అంశాలపై సంఘ పాలకవర్గం వెంటనే స్పందించి నివారణ చర్యలు తీసుకోవాలి. ఏ సంఘంలో నిధుల అపహరణ జరిగితే ఆ సంఘ సభ్యులే ఆ నష్టాన్ని భరించవలసి ఉంటుంది. కాబట్టి నిధుల అపహరణ జరగకుండా సంఘ పాలకవర్గం నిధులను చాలా జాగ్రత్తగా పరిరక్షించాలి.

## 12. ప్రత్యేక అప్పులు

సభ్యులలో బకాయిపడేతత్వాన్ని తగ్గించడానికి, బృంద సభ్యులుగా తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి, సభ్యుల యొక్క అదనపు ఆర్థిక అవసరాలను తీర్చడానికి మరియు మిగులు నిధుల వినియోగం కొరకు ప్రత్యేక అప్పు సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. 33 సమితుల పరిధిలోని 359 సంఘాలలో 36,526 సభ్యులు రూ 65,70,75,020లను ప్రత్యేక అప్పులుగా వినియోగించుకోవడం జరుగుతుంది. ప్రత్యేక అప్పును పొందడానికి సభ్యులు గత 2 సంవత్సరాలలో ఒక నెల కూడా సంఘానికి బకాయి పడకుండా ఉండాలి.

## 13. పొదుపు సంఘాల పాలకవర్గ సమావేశాలు

సభ్యులందరు కలిసి సంఘాన్ని నిర్వహించలేరు. కాబట్టి ఉపవిధులలో పేర్కొన్న విధంగా 12 సభ్యులను పాలకవర్గ సభ్యులుగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకొని సంఘ నిర్వహణ బాధ్యతను సభ్యులు వారికి అప్పగిస్తారు. వీరు ప్రతినెల క్రమం తప్పకుండా పాలకవర్గ సమావేశాలను జరుపుకోవాలి. సంఘ నెలవారీ లెక్కల పట్టికలపై సమీక్ష, సభ్యులకు అప్పు మంజూరీ, బకాయిదారుల సమీక్ష మొదలగు అంశాల గురించి చర్చించుకోవాలి. కింది అంశాలను తప్పనిసరిగా సంఘ పాలకవర్గం పాటించాలి:

13.1. పాలకవర్గ సభ్యులందరూ తమ వంతు బాధ్యతగా పాలకవర్గ సమావేశాలకు సమయపాలన పాటిస్తూ హాజరు కావాలి.

13.2. పాల్గొన్న పాలకవర్గ సభ్యులందరూ సమావేశంలో జరిగే చర్చలలో పూర్తి స్థాయిలో పాల్గొనాలి.

13.3. సమావేశానికి పాలకవర్గ సభ్యులు తగినంత సమయాన్ని కేటాయించాలి.

సంఘ పాలకవర్గ సమావేశాల నాణ్యత సంఘ ప్రగతిని నిర్దేశిస్తుందనే విషయాన్ని సంఘాల పాలకవర్గాలు గుర్తించాలి.

కొన్ని సంఘాలలో పాలకవర్గ సభ్యులు, పాలకవర్గ సమావేశ భృతిని తీసుకోవడం లేదు. నిధులు పెరుగుతున్నందున పాలకవర్గ సభ్యుల దృష్టి నిధుల పరిరక్షణకు ఎంతో అవసరం. పాలకవర్గ సమావేశ భృతి తీసుకోని సంఘాల పాలకవర్గ సభ్యులు సమావేశ భృతిని నిర్ణయించుకొని సమావేశ భృతి తీసుకుంటే బాగుంటుంది. తద్వారా వారు ఎక్కువ సమయాన్ని సంఘానికి కేటాయించడం వలన సంఘం అభివృద్ధి చెందే అవకాశం ఉన్నది.

## 14. కంప్యూటరీకరణ

స్వకృషి ఉద్యమానికి సహవికాస అందిస్తున్న సేవలలో కంప్యూటర్ సేవలు ఒక భాగం. కంప్యూటరీకరణ కాకముందు కొన్ని సంఘాల, సమితుల లెక్కలు ఆర్థిక సంవత్సరం ముగిసిన రెండు నెలల వరకు కూడా ముగింపు లెక్కలు పూర్తికాకపోయేవి. సాంకేతిక పరిజ్ఞానాన్ని కంప్యూటరీకరణ రూపంలో స్వకృషి సంఘాలలో, సమితులలో ప్రవేశపెట్టడం ద్వారా తమ సభ్యులకు, సభ్యసంఘాలకు మరింత మెరుగైన సేవలను అందించాలనే ఉద్దేశంతో 2005 నుండి సంఘాలను, సమితులను కంప్యూటరీకరణ చేసుకోవడం జరిగింది. ఇందుకు కావలసిన ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని సహవికాస అందించింది.

31 మార్చి 2026నాటికి 33 సమితులకుగాను 33 సమితులు లెక్కలను కంప్యూటరీకరణ చేసుకున్నాయి. 33 సమితులలో 363 సంఘాలున్నాయి. వీటిలో 357 సంఘాలు కంప్యూటరీకరణ చేయబడినవి. ఇందులో 348 సంఘాలు కంప్యూటర్లను కొనుగోలు చేసి తమ లెక్కలను కంప్యూటరీకరణ చేసుకున్నాయి. 9 సంఘాలు సమితి కంప్యూటర్ల ద్వారా తమ లెక్కలను కంప్యూటరీకరణ చేసుకున్నాయి. ఇంకను 6 సంఘాలు తమ లెక్కలను కంప్యూటరీకరణ చేసుకోవల్సి ఉంది. మహిళా పొదుపు ఉద్యమంలోని 33 సమితులలో 1,58,135 సభ్యులు కలరు. ఇందులో కంప్యూటరీకరణ చేయబడిన 33 సమితులలో 357 సంఘాలలోని 1,56,618 సభ్యుల వివరాలను కంప్యూటరీకరించడం జరిగింది. ఇంకనూ మిగిలిన 6 సంఘాలలోని 1,517 సభ్యుల వివరాలను కంప్యూటరీకరణ చేసుకోవలసి ఉంది. మహిళా పొదుపు ఉద్యమంలో 100 శాతం సమితులు, 98 శాతం సంఘాలు, 99 శాతం సభ్యుల లెక్కలను కంప్యూటరీకరణ చేసుకున్నాయి. ఆర్థిక స్థోమత కల్గిన సమితులు, సంఘాలు తమ లెక్కలను కంప్యూటరీకరణ చేసుకొని సరియైన సమయానికి, సరియైన లెక్కలను నిర్వహించుకుంటున్నాయి.

**సాంకేతిక సమస్యలను పరిష్కరించుటకై చేసే సందర్శనలు :**

గ్రామాలలో విద్యుత్ సరఫరా లోపం వలన మరియు కంప్యూటర్ నిర్వహణా లోపం వలన కంప్యూటర్‌లోని హార్డ్‌వేర్ పరికరాలలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడం కొరకు సర్వీస్‌కాల్ కాకుండా అదనంగా చేసే సందర్శనలను సాంకేతిక సమస్యలను పరిష్కరించుటకై చేసే సందర్శనలు అంటున్నాము. 1 ఏప్రిల్ 2025 నుండి 31 మార్చి 2026నాటికి 348 సంఘాలకు 946 సందర్శనలు సహవికాస సిబ్బంది చేశారు. ఈ సందర్శనలలో ముఖ్యంగా కింది సమస్యలను పరిష్కరించడం జరిగింది:

- మైక్రోసాఫ్ట్ ఆపరేటింగ్ సిస్టమ్ ఇన్‌స్టాలేషన్, యం.యస్. ఆఫీస్ సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాలేషన్ చేయడం.
- కంప్యూటర్ హార్డ్‌వేర్ పరికరాలకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ చేయడం మరియు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయడం.

- స్వకృషి అకౌంటింగ్ నూతన సాఫ్ట్‌వేర్‌లో ఎదురౌతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించడం.
- నూతన సాఫ్ట్‌వేర్ బిల్డ్ వర్షన్స్ అప్‌డేట్ చేయడం, సాఫ్ట్‌వేర్ బిల్డ్ వర్షన్స్ అప్‌డేట్‌లో ఎదురౌతున్న సమస్యలను పరిష్కరించడం.
- హార్డ్‌డిస్క్, ఎస్ యం పి యస్, మదర్ బోర్డులు, బ్యాటరీలు, స్టెబిలైజర్లు పాడైపోయినందున వాటి స్థానాలలో కొత్త పరికరాలను ఏర్పాటు చేయడం.
- ప్రింటర్, మానిటర్లను రిపేరు చేయించడం.
- నూతన కంప్యూటర్లు, ప్రింటర్లు ఇన్‌స్టాల్ చేయుటకై సంఘాలను సందర్శించడం.
- స్వకృషి అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ అప్ డేట్స్ ఇన్‌స్టలేషన్‌కై సంఘాలను సందర్శించడం
- సమితి, సంఘాలలో కంప్యూటర్ నిర్వహణలో, సాఫ్ట్‌వేర్ నిర్వహణలో ఇంటర్‌నెట్ సేవలు వినియోగం, ఇంటర్‌నెట్ సేవల సెట్టింగ్స్‌పై ఎదురౌతున్న సమస్యలపై అవగాహనకై సమితి పరిధిలోని సంఘాల గణకుల సమావేశాలకు హాజరై సలహా సూచనలు ఇవ్వడం జరుగుతుంది.

**14.1 స్వకృషి అకౌంట్స్ ప్యాకేజి వలన సభ్యులు, సంఘాలు పొందుతున్న లాభాలు**

14.1.1 రోజువారీ తాజా లెక్కల నిర్వహణ

14.1.2 సంఘాల లెక్కల నమోదులలో గణకులు చేసిన పొరపాట్లను ఆన్‌లైన్ ద్వారా సరిచేయడం.

14.1.3 నూతన సాఫ్ట్‌వేర్ ద్వారా సంఘాల లెక్కల డేటా బ్యాకప్‌లు ఆన్‌లైన్ ద్వారా సర్వర్‌లో నిక్షిప్తం చేయడం

14.1.4 స్వకృషి పొదుపు ఉద్యమ పద్ధతుల అమలు

14.1.5 సంఘ లెక్కలలో ఖచ్చితత్వాన్ని సాధించడం

14.1.6 సభ్యులకు సంఘంపై పూర్తి నమ్మకాన్ని కలిగించడం

14.1.7 సభ్యులు కోరిన సమాచారాన్ని వెంటనే అందించడం

14.1.8 తక్కువ సమయంలో, తక్కువ శ్రమతో, ఎక్కువ సమాచారాన్ని, ఎక్కువ పనిని పూర్తి చేయడం.

14.1.9 సంఘాల గణకుల పనితీరుపై నియంత్రణ సాధించడం

14.1.10 సభ్యులకు ఇచ్చే అప్పులను సంఘ పర్యవేక్షకులు కంప్యూటర్లలో ఆమోదించడం.

కంప్యూటరీకరణ ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు కంప్యూటరీకరణలో ఎదురైన ఎన్నో సమస్యలను, సవాళ్ళను స్వీకరిస్తూ, ఉద్యమ శ్రేయస్సు కోసం సహవికాస రూపొందించిన పద్ధతులకు అనుగుణంగా సాఫ్ట్‌వేర్‌లో ఎన్నో మార్పులు, చేర్పులు చేసుకుంటు సాఫ్ట్‌వేర్‌ను పటిష్టవంతంగా తయారు చేసుకుంటు ముందుకు వెళ్తున్నాము. తద్వారా పొదుపు సమితులను, సంఘాలను మరియు సభ్యులను క్రమశిక్షణతో, ఆర్థిక స్వావలంబన దిశలో ముందుకు తీసుకు వెళ్ళగలుగుతున్నాము.

సంఘాలలో సభ్యులకు మరిన్ని అధునాతన సేవలను అందించుటకు స్వకృషి నూతన అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్‌లో సభ్యులకు యస్.యం.యస్. సేవలు బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా సభ్యుల ఆర్థిక లావాదేవీల నిర్వహణ వంటి సేవలను రానున్న రోజులలో అందించడం జరుగుతుంది.

## 15. మార్గదర్శకులు

ఏ సభ్యురాలైనా తాను సంపాదించలేని రోజున అంటే వృద్ధాప్యంలో ఇతరులపై ఆధారపడకుండా గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలనేదే పొదుపు సంఘ ఉద్దేశం. వృద్ధాప్యం కాకూడదు ఏ సభ్యురాలికి శాపం అనే భావన ఇందులో ఇమిడి ఉంది.



మక్తుంపురం మహిళా సమితి పరిధిలోని కొత్తూరు సంఘంలో మార్గదర్శకులకు ప్రోత్సాహకం అందజేస్తున్న సమితి, సంఘ ప్రతినిధులు

సంఘంలో చేరి సంఘంపై నమ్మకముంచి సభ్యులుగా కొనసాగి, సంఘ అభివృద్ధికి కారకులై, సభ్యత్వం ముగిసి తమ పొదుపులు, నిక్షేపాలను సంఘంలో జమచేసుకొన్న వారిని మార్గదర్శకులు అంటున్నాము. వీరు నేటి, రేపటి తరాల పొదుపు సంఘాల సభ్యులకు మార్గదర్శకులు. వీరి నిక్షేపాలను మార్గదర్శకుల నిక్షేపాలు అంటున్నాము. 31 మార్చి 2026నాటికి 33 సమితులలో 315 సంఘాలలో 6,302 మార్గదర్శకులు కలరు. వీరి నిక్షేపాలు రూ 11,40,71,236లు కలవు.



ఊకల్ మహిళా సమితి పరిధిలోని మొండ్రాయి-1 సంఘంలో మార్గదర్శకులకు ప్రోత్సాహకం అందజేస్తున్న సమితి, సంఘ ప్రతినిధులు

ఈ సభ్యురాలు సభ్యత్వం ముగిసిన రోజున తన ఖాతాలో ఉన్న నియమిత పొదుపులు, బోనస్, అభయనిధి నిక్షేపాలను మాత్రమే సంఘంలో మార్గదర్శకుల నిక్షేపాలుగా పెట్టుకునే అవకాశాన్ని సంఘం వీరికి కల్పించింది.

15.1. మార్గదర్శకుల నిక్షేపాలపై సంఘం సభ్యులకు ఇచ్చే అప్పులపై వసూలు చేసే వార్షిక వడ్డీని చెల్లిస్తుంది. (9%/12% మించకుండ)

15.2. ఈ వడ్డీని మార్గదర్శకులు తమ ఇష్ట ప్రకారం (నెలకు, 3 నెలలకు, 6 నెలలకు లేదా 12 నెలలకు) తీసుకోవచ్చును. ఒకవేళ వడ్డీని వీరు తీసుకోనట్లైతే సంవత్సరాంతాన అట్టి వడ్డీ వారి సాధారణ పొదుపులకు జమ చేయబడుతుంది.

15.3. మార్గదర్శకులు తమ ఆరోగ్య, ఆర్థిక అవసరాల నిమిత్తం తమ నిక్షేపాల నిల్వ రూ 10,000లకు తగ్గకుండా ఉంచి పాక్షికంగా నిక్షేపాలను వాపస్ తీసుకోవచ్చు.

ఈ అవకాశాన్ని సభ్యత్వం ముగిసిన సభ్యులందరూ వినియోగించుకొనే విధంగా ప్రోత్సహించవలసిన బాధ్యత ఉద్యమ కార్యకర్తలపై ఉంది. అప్పుడే పొదుపు సంఘ ఉద్దేశం నెరవేరడానికి మన వంతు కృషి చేసినవారమవుతాము.

65 సంవత్సరాల వయస్సు నిండే వరకు సంఘంలో సభ్యులుగా కొనసాగి ముగింపు అయిన సభ్యులకు స్వకృషి పొదుపు ఉద్యమ నిర్ణయాలలో భాగంగా వీరి మొత్తం పొదుపులపై ప్రోత్సాహకం ఇవ్వడం జరుగుతున్నది. సభ్యత్వం ముగిసినప్పటికి సంఘం నుండి వాపస్ వెళ్ళిపోకుండా సంఘంలోనే మార్గదర్శకులుగా కొనసాగేందుకు సభ్యులను ప్రోత్సహించడం జరుగుతున్నది.

## 16. పొదుపు సమితుల సాధారణ మహాసభలు

సమితిలోని సభ్యసంఘాల పాలకవర్గ సభ్యులు తమ పొదుపు సంఘాలలో, సమితులలో అమలు చేస్తున్న పద్ధతులపైన సమీక్ష చేసుకోవాలి. అదేవిధంగా తదుపరి సంవత్సరం నుండి అమలు చేయాలనుకున్న నూతన పద్ధతుల అమలు గురించి చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి. ఇందుకై సమితి స్థాయిలో సాధారణ మహాసభలను నిర్వహించుకుంటున్నారు. సమితుల ఉపవిధుల ప్రకారం ప్రతి సంవత్సరం 28/29 ఫిబ్రవరి నాటికి మహిళా పొదుపు సమితులు తమ సాధారణ మహాసభలను నిర్వహించుకోవాలి. కాని కార్యశాల నిర్ణయానుసారం ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి పొదుపు సమితులు సాధారణ మహాసభను నిర్వహించుకోవాలని నిర్ణయించుకోవడమైనది.

## 17. పొదుపు సమితుల వార్షిక మహాసభలు



హుస్నాబాద్-2 సమితి వార్షిక మహాసభలో పాల్గొన్న సంఘాల పాలకవర్గ సభ్యులు

మహిళా పొదుపు సమితుల ఆర్థిక సంవత్సరం 1 ఏప్రిల్‌న ప్రారంభమై 31 మార్చితో ముగుస్తుంది. ఉపవిధుల ప్రకారం ఆర్థిక సంవత్సరం ముగిసిన మూడు నెలలలోపు అనగా 30 జూన్‌లోపు సమితులు తమ వార్షిక మహాసభలను నిర్వహించుకోవాలి. ఆడిట్ చేసిన వార్షిక లెక్కలను, వార్షిక నివేదికను తయారుచేసి మహాసభను నిర్వహించుట పాలకవర్గం బాధ్యత. 30 జూన్ 2026నాటికి 33 మహిళా పొదుపు సమితులకుగాను 33 సమితులు తమ వార్షిక మహాసభలు నిర్వహించుకున్నాయి. 363 సంఘాలకు గాను ఈ మహాసభలలో 361 సంఘాల నుండి 3,761 ప్రతినిధులు పాల్గొన్నారు. మొత్తం హాజరు శాతం 86% కలదు. హాజరైన సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు కింది విధంగా ఉన్నాయి:



సైదాపూర్ సమితి వార్షిక మహాసభలో నివేదికను చదువుచున్న సమితి అధ్యక్షులు

17.1 నూతన సాఫ్ట్‌వేర్‌లో బయోమెట్రిక్, ఎస్.ఎమ్.ఎస్. సౌకర్యం కల్పించాలి.

17.2 సంఘాల పాలకవర్గ సభ్యులకు సహవికాస వారు శిక్షణలు ఇవ్వాలి.

17.3 సంఘాలలో సభ్యుల అప్పుల సీలింగ్ పరిమితి పెంచాలి.

17.4 సామూహిక నిధి ప్రీమియం, క్లెం మొత్తాలను పెంచాలి.

17.5 ప్రత్యేక అప్పు మొత్తం పెంచాలి.

ఈ ఆర్థిక సంవత్సరంలో సైదాపూర్ మహిళా పొదుపు సమితి 25 సంవత్సరాలు (Silver Jubilee) పూర్తి చేసుకున్నది. అలాగే 31-3-2026 నాటికి 15 సమితులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నవి

2025-26 సంవత్సరానికిగాను 33 సమితులకుగాను 6 సమితులలో రహస్య బ్యాలెట్ పద్ధతిలో అధ్యక్షులకు, 1 సమితిలో ఉపాధ్యక్షులకు ఎన్నికలు జరిగాయి.

## 18. ప్రాంతీయ సమావేశాలు



ములుకనూరు మహిళా సమితి వార్షిక మహాసభలో పాల్గొన్న సంఘాల పాలకవర్గ సభ్యులు

స్వకృషి సహకార ఉద్యమ పరిధిని 6 ప్రాంతాలుగా పరిగణించుకొని ఆ ప్రాంతంలోని మహిళా, పురుషుల పొదుపు సమితుల అధ్యక్షుల, పర్యవేక్షకుల, గణకులతో ప్రాంతీయ సమావేశాలు నిర్వహించుకుంటున్నాము. ఆ ప్రాంతంలోని మహిళా పొదుపు సమితి పరిధిలోని సంఘాలలో స్వకృషి మహిళా పొదుపు ఉద్యమ పద్ధతులు, అలాగే పురుషుల పొదుపు సమితి పరిధిలోని సంఘాలలో స్వకృషి పురుషుల పొదుపు ఉద్యమ పద్ధతులను ఆచరించే వాతారణాన్ని కల్పించడం అలాగే ఆ ప్రాంతంలో ఎదురౌతున్న సమస్యలను, సవాళ్ళను దృష్టిలో ఉంచుకొని వాటికి పరిష్కార మార్గాలను నిర్ణయించుకోవాలనేదే ఈ ప్రాంతీయ సమావేశాల ఉద్దేశ్యం.

## 19. సమితిలో సంఘాల సభ్యత్వం 15 దాటినట్లైతే రెండు సమితులుగా విభజన

సమితి నిర్వహణ, పర్యవేక్షణా సౌలభ్యం కొరకు ఆ సమితిని రెండు సమితులుగా విభజన చేసుకోవాలి. తద్వారా సమితి పాలకవర్గ సమావేశాలలో అన్ని సంఘాల అధ్యక్షులందరు పూర్తి స్థాయిలో చర్చలలో పాల్గొంటారు. అలాగే సమితి అందించే ముఖ్యమైన సేవలలో ఒకటైన సంఘాల నెలవారీ ఆడిట్ సకాలంలో అనగా ఏ నెలకు ఆనెల జరుగుతుంది. అంతే కాకుండా సమితి పర్యవేక్షకులు ప్రతి నెల అన్ని సంఘాల పాలకవర్గ సమావేశాలకు హాజరై తగిన సలహా, సూచనలను ఇచ్చుటకు వీలవుతుంది. 2025-26 సంవత్సరానికి 2 సమితులు విభజన జరిగి 2 కొత్త సమితులుగా ఏర్పడినది.

| క్ర సం | సమితి పేరు | కొత్తగా ఏర్పడిన సమితులు | కొత్త సమితి పేరు |
|---|---|---|---|
| 1 | మడికొండ | 1 | మడికొండ-2 |
| 2 | హుస్నాబాద్ | 1 | హుస్నాబాద్-2 |

## 20. శిక్షణా కార్యక్రమాలు

స్వకృషి ఉద్యమానికి సహవికాస అందించే సేవలలో శిక్షణలు అతి ముఖ్యమైనవి. సంఘాల, సమితుల ప్రతినిధులు స్వకృషి పొదుపు ఉద్యమ పద్ధతులకు అనుగుణంగా సంఘాలను, సమితులను నడిపించుకునే నైపుణ్యము, సమర్థత, స్థోమతలను ఉద్యమ కార్యకర్తలలో పెంచుటకు అవసరమైన శిక్షణలను సహవికాస ఇస్తున్నది. ఇందులో భాగంగా సహవికాస శిక్షణా కేంద్రంలో ఉపవిధులపై 5 రోజులు శిక్షణలు ఇవ్వటమైనది. ఇందులో 33 సమితుల నుండి 82 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే క్షేత్రపరిధిలో సహవికాస ప్రతినిధులు 33 మహిళా పొదుపు సమితులలో శిక్షణలు ఇవ్వటమైనది. ఇందులో 362 సంఘాల నుండి 760 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. దీనితోపాటు క్షేత్రపరిధిలో 6 సమితులలోని 33 మహిళా పొదుపు సంఘాల పాలకవర్గాలకు కూడా సహవికాస ప్రతినిధులు శిక్షణలు ఇవ్వటమైనది. ఇందులో 330 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

సహవికాస అందించే శిక్షణలను సద్వినియోగం చేసుకుని ఉద్యమ కార్యకర్తలు తమ నైపుణ్యాన్ని పెంచుకొని సంఘాలను, సమితులను స్వకృషి పద్ధతులకు అనుగుణంగా నడిపించుకోవాలని సహవికాస ఆశిస్తున్నది.

## 21. 2025-26లో సహవికాసలో జరిగిన నెలవారీ సమితి ప్రతినిధుల సమావేశంలో సమితి అధ్యక్షులు చేసిన ముఖ్య తీర్మానాలు

స్వకృషి పొదుపు ఉద్యమంలో మహిళా పొదుపు సమితులన్ని ఒకే రకమైన పద్ధతులను పాటించాలి. సమితులు సభ్య సంఘాలకు సమర్థవంతమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో సహవికాసలో సమితుల ప్రతినిధుల నెలవారీ సమావేశము జరుగుతున్నది. ఈ సమావేశాలలో సమితుల ప్రతినిధులు తాము ఉద్యమంలో ఎదుర్కొంటున్న సవాళ్ళను గురించి, నూతన పద్ధతులను గురించి చర్చలు జరిపి నిర్ణయాలు చేసుకుంటున్నారు. 2025-26లో మహిళా పొదుపు సమితులు చేసుకున్న నిర్ణయాలు కింది విధంగా ఉన్నాయి:

1. 2026 సంవత్సరానికిగాను సామూహిక నిధి పథక 1 ప్రీమియం రూ 160లు, హామీ 50,000లుగా ఉంటుంది.
2. 2026 సంవత్సరానికిగాను సామూహిక నిధి మార్గదర్శకుల పథక ప్రీమియం రూ 250లు హామీ రూ 12,000లుగా ఉంటుంది.
3. 01 జూలై 2025 నుండి 30 జూన్ 2026 వరకు హార్డ్‌వేర్ వార్షిక నిర్వహణ సేవారుసుము కంప్యూటర్ ఒక్కంటికి రూ 2,500ల చొప్పున సహవికాసకు చెల్లించాలి. 2025 సంవత్సరంలో కొత్తగా తీసుకున్న సంఘాల, సమితుల కంప్యూటర్లకు మినహాయింపు ఇవ్వబడినది.
4. సంఘం, సమితిలో అప్పు పొందుటకు సంఘ సభ్యుల అప్పు బకాయి శాతం 6కు మించకూడదు.
5. సమితిలో అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా పోటీ చేయుటకు సంఘం సగటు అప్పు బకాయి శాతం 5కు మించకూడదు.
6. 2026-27 సంవత్సరానికిగాను (అధ్యక్షుల, ఉపాధ్యక్షుల పదవీకాలం కొరకు) జనవరి 2026 నుండి నామినేషన్ వేసే తేదీకి ముందు నెల వరకు సగటు అప్పుబకాయి శాతం 5కు మించకూడదు. భవిష్యత్తులో ఏప్రిల్ నుండి నామినేషన్ వేసే తేదీకి ముందు నెల వరకు చూడాలి.
7. సమితిలో అధ్యకులుగా, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన తరువాత నెలలలో ఆ సంఘ సభ్యుల అప్పు బకాయి 5 శాతం మించిననూ ఎన్నికైనవారు ఎటువంటి అనర్హతకు గురికారు.
8. సమితిలో గత సంవత్సరం వచ్చిన లోటును ప్రస్తుత సంవత్సరపు మిగులు నుండి భర్తీ చేసుకోవాలి. మిగులు లేని సందర్భంలో సంఘాల నుండి వసూలు చేసి ఆ లోటును భర్తీ చేయాలి.
9. సమితులలో దీర్ఘకాలికంగా చెల్లించవలసినవిగా ఉన్న మొత్తాలను సమితి పాలకవర్గ నిర్ణయానుసారం సమితిలో వచ్చిన లోటు వరకు మాత్రమే భర్తీ చేయాలి.
10. సమితులలోని సంఘాల సాధారణ పొదుపులపై 2025- 26 ఆర్థిక సంవత్సరానికిగాను, 4వ క్వాటర్‌కు సంబంధించిన (అనగా జనవరి 2026 నుండి మార్చి 2026 వరకు) వడ్డీని లెక్కించకూడదు. ఇక ముందు కూడా అనగా 2026-27 ఆర్థిక సంవత్సరం నుండి సంఘాల సాధారణ పొదుపులపై సమితి వడ్డీని ఇవ్వకూడదు.
11. 2026-27 ఆర్థిక సంవత్సరం నుండి సంఘాలలోని సభ్యుల సాధారణ పొదుపులపై వడ్డీని ఇవ్వకూడదు.
12. 2025-26 ఆర్థిక సంవత్సరం నుండి సంఘాల ఆస్తుల యొక్క తరుగుదలలను పుస్తక విలువపై మాత్రమే తగ్గుతున్న నిల్వల పద్ధతిలో (Written Down Values Method) లెక్కించాలి.

13. 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను సమితుల ఆస్తుల యొక్క తరుగుదలలను కొన్న వెలపై స్థిరవాయిదాల పద్ధతిలో లెక్కించాలి.

14. 2026-27 ఆర్థిక సంవత్సరం నుండి సమితుల ఆస్తుల యొక్క తరుగుదలలను పుస్తక విలువపై తగ్గుతున్న నిల్వల పద్ధతిలో (Written Down Values Method) లెక్కించాలి.

15. సంఘాలలో, సమితులలో 1 అక్టోబర్ నుండి కొనుగోలు చేసిన ఆస్తులపై తరుగుదలను ఆ ఆస్తి యొక్క తరుగుదల శాతంలో సగం లెక్కించాలి.

16. నూతనంగా ఎన్నిక అయ్యే పాలకవర్గ సభ్యుల పదవీకాలం 3 సంవత్సరాలు ఉంటుంది. ఇది 1 జూలై నుండి 30 జూన్ వరకు లెక్కించాలి. 36 నెలల పదవీ కాలంలో వరుసగా 3 నెలలు సమావేశానికి హాజరు కాకపోతే పదవిని కోల్పోతారు. మరియు వారి పదవీకాలం అనగా 1 జూలై నుండి 30 జూన్ వరకు అక్కడక్కడ 4 సమావేశాలకు హాజరు కాకపోతే పదవిని కోల్పోతారు.

17. సంఘాలలో, సమితులలో ముగింపు నగదు నిల్వను భౌతిక సరినిరూపణకు ముందుంచని నిల్వలకు సంఘ, సమితి గణకులు, పర్యవేక్షకులు మరియు పాలకవర్గ సభ్యులపై తీసుకోవలసిన చర్యలు కింది విధంగా ఉంటాయని కార్యశాల నిర్ణయించింది:

| క్ర.సం | రూపాయలు | పర్యాయం | గణకులు | పర్యవేక్షకులు/పాలకవర్గం |
|---|---|---|---|---|
| 1 | 1,000 లోపు | 1<br>2<br>3 | పాలకవర్గానికి వివరణ ఇవ్వాలి. చూపని నిల్వలో 50% అపరాధాన్ని చెల్లించాలి. | పాలకవర్గానికి వివరణ ఇవ్వాలి. చూపని నిల్వలో 50% అపరాధాన్ని చెల్లించాలి. |
| 2 | 1,001 నుండి 5,000ల లోపు | 1 | రాబోయే మొదటి సంవత్సరంలో వర్తించే ఇంక్రిమెంట్లను ఇవ్వకూడదు. | పదవిని కోల్పోతారు. తిరిగి పాలకవర్గ సభ్యులుగా రావడానికి 5 సంవత్సరాలు పూర్తికావాలి. |
| | | 2 | ప్రస్తుత వేతనం నుండి ఒక ఇంక్రిమెంటును తగ్గించాలి. | |
| | | 3 | ఉద్యోగం నుండి తొలగించి, బృందం నుండి 0' గ్రూపునకు సభ్యత్వాన్ని బదిలీ చేయాలి | |
| 3 | 5,001 నుండి 10,000ల లోపు | 1 | ఉద్యోగం నుండి తొలగించి, బృందం నుండి 0' గ్రూపునకు సభ్యత్వాన్ని బదిలీ చేయాలి | పదవిని కోల్పోతారు. తిరిగి పాలకవర్గ సభ్యులుగా రావడానికి 5 సంవత్సరాలు పూర్తికావాలి. బృందం నుండి '0' గ్రూపుకు సభ్యత్వాన్ని బదిలీ చేయాలి. |
| 4 | 10,001 ఆపైన | 1 | ఉద్యోగం, సభ్యత్వం నుండి తొలగించాలి. | పదవి, సభ్యత్వం నుండి తొలగించాలి. |

18. సమితుల వార్షిక మహాసభలు పూర్తైన తర్వాత నూతనంగా వచ్చిన సంఘాల పాలకవర్గ సభ్యులకు ప్రతీ సమితిలో ఉపవిధులపై శిక్షణలను సమితి ప్రతినిధులు తప్పకుండా ఇవ్వాలి.

19. సమితి కార్యాలయ ఆఫీషియల్ పనుల విషయమై అనగా ఇన్కమ్ ట్యాక్స్, ఇపిఎఫ్, ఇఎస్ఐ, ఇపిఎఫ్ మరియు ఇఎస్ఐ ఆన్లైన్ పేమెంట్స్ కొరకు సమితి గణకుల పేరున సిమ్ కార్డు ఏర్పాటు చేసుకోవాలి. దీనికి అయ్యే ఖర్చు సమితి భరిస్తుంది.

20. సమితుల పరిధిలోని సంఘాల లెక్కల అంతర్గత ఆడిట్‌ను సంఘ పాలకవర్గ సభ్యుల నుండి సంవత్సరానికి ఇద్దరు చొప్పున ఏ నెలకు ఆ నెల సంఘ లెక్కలను అంతర్గత ఆడిట్ చేయాలి. ఇందుకై ఎంపికైన వారికి సంఘంలోనే సమితి గణకులచే ఆడిట్‌పై శిక్షణ ఇవ్వబడుతుంది. ఆడిట్ చేసిన పాలకవర్గ సభ్యులకు ఒక్క రోజుకు ఒక్క పాలకవర్గ సభ్యురాలికి రూ 150లకు మించకుండా సంఘం నుండి ఆడిట్ భృతిని ఇవ్వాలి. ఆడిట్ నివేదికను తయారుచేసి సంఘానికి అందజేయాలి. 01 ఏప్రిల్ 2026 నుండి ఈ ఆడిట్ పద్ధతి అమలులోకి వస్తుంది. 2026-27 ఆర్థిక సంవత్సరపు ప్రారంభ నిల్వలతో సహా ఆడిట్ చేయాలి.

21. సమితులలో లెక్కల అంతర్గత ఆడిట్‌ను సమితి పాలకవర్గ సభ్యుల నుండి సంవత్సరానికి ఇద్దరు చొప్పున ఏ నెలకు ఆనెల సమితి లెక్కలను అంతర్గత ఆడిట్ చేయాలి. ఇందుకై ఎంపికైన వారికి సమితిలోనే సహవికాస ప్రతినిధులచే ఆడిట్‌పై శిక్షణ ఇవ్వబడుతుంది. ఆడిట్ చేసిన పాలకవర్గ సభ్యులకు ఒక్క రోజుకు ఒక్క పాలకవర్గ సభ్యురాలికి రూ 150లకు మించకుండా ఆడిట్ భృతిని మరియు వాస్తవ ప్రయాణ చార్జీలు సమితి నుండి ఇవ్వబడుతాయి. ఆడిట్ నివేదికను తయారుచేసి సమితికి అందజేయాలి. 1 ఏప్రిల్ 2026 నుండి ఈ ఆడిట్ పద్ధతి అమలులోకి వస్తుంది. 2026-27 ఆర్థిక సంవత్సరపు ప్రారంభ నిల్వలతో సహా ఆడిట్ చేయాలి.

22. ప్రతి సంవత్సరం సంఘం, సమితి అధ్యక్షులు కొత్తగా ఎన్నికైన సందర్భంలో సంఘానికి, సమితికి సంబంధించిన ముఖ్యమైన పత్రాలు, పుస్తకాలు, ఆస్తుల వివరాలను ఒక రిజిస్టర్‌లో రాసి కొత్తగా ఎన్నికైన అధ్యక్షులకు మాజీ అధ్యక్షులు చార్జ్ అప్పగించాలి.

23. సంఘాల ఆడిట్‌లో భాగంగా సమితి గణకులు సభ్యులకు ఇచ్చిన అప్పులను నేరుగా ఫోన్లు చేసి, ఇచ్చిన అప్పులను నిర్ధారణ చేసుకోవాలి. ఒకవేళ ఫోన్లు కలవని సభ్యుల వివరాలను ఆడిట్ నివేదికలో పొందుపరచి సంఘానికి అందజేయాలి. ఫోన్లు కలవని సభ్యుల అప్పుల తనిఖీ బాధ్యత సంఘ పాలకవర్గానిదే.

24. సంఘాల సమితి గణకులకు ఇఎస్‌ఐ సౌకర్యం కల్పించాలి.

పైన పేర్కొన్న ముఖ్య తీర్మానాలను పొదుపు సమితుల పాలకవర్గ సభ్యులు తమ నెలవారీ సమితి పాలకవర్గ సమావేశాలలో మొదటగా తీర్మానించుకోవాలి. తిరిగి ప్రతీ సంఘ పాలకవర్గ సమావేశంలో సంఘాల పాలకవర్గ సభ్యులు కూడా తీర్మానించుకోవాలి. కానీ ముఖ్య తీర్మానాలకు సంబంధించిన ఈ కీలకమైన సమాచారాన్ని సమితి పాలకవర్గం సంఘాల స్థాయికి తీసుకువెళ్ళడం లేదు. కాబట్టి స్వకృషి పొదుపు ఉద్యమ తీర్మానాలపై సంఘాల పాలకవర్గ సభ్యులకు, గణకులకు, సభ్యులకు అవగాహన కలగడం లేదు. అందువలన ఉద్యమ నిర్ణయాలపై వారు ప్రతికూల (Negative) దృక్పథాన్ని కలిగి ఉండి, ఉద్యమానికి వ్యతిరేకంగా పాలకవర్గ సభ్యులు, సభ్యులు మహాసభలలో మాట్లాడుతున్నారు. తద్వారా సభ్యులకు ఏ సేవలనైతే అందించదలచుకున్నామో ఆ సేవలను పూర్తి స్థాయిలో అందించలేకపోతున్నాము. కాబట్టి ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సమితి ప్రతినిధులు సంఘ స్థాయికి, సంఘ పాలకవర్గ సభ్యులు సభ్యుల స్థాయికి ఈ సమాచారాన్ని తప్పకుండా చేరవేయగలరని సహవికాస ఆశిస్తున్నది.

పొదుపు సమితుల అధ్యక్షులు తీసుకున్న నిర్ణయాలను 1 ఏప్రిల్ 2026 నుండి తప్పకుండా సంఘాలలో, సమితులలో అమలుపరుస్తూ సభ్యుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడగలరని సహవికాస ఆశిస్తున్నది.

## 22. నిధుల అపహరణ:

సంఘాలలో, సమితులలో సభ్యత్వం, నిధులు పెరుగుతున్నవి. పెరుగుతున్న నిధులను కాపాడుకోవాలి. ఈ నిధులను సద్వినియోగం చేసుకుంటూ ఎవరికి వారు తమ బాధ్యతలను గుర్తెరిగి సభ్యులకు మెరుగైన సేవలను అందించాలి. ఎవరి బాధ్యతలను వారు నిర్వహించకపోవడం వలన కొన్ని సంఘాలలో, సమితులలో నిధుల అపహరణ జరుగుతున్నది. నిధుల అపహరణకు కారణాలు మరియు నివారణా చర్యలు కింది విధంగా ఉన్నాయి. ఇందుకై కింద పేర్కొన్న అనువర్తనా చర్యలు చేపట్టాలి:

### 22.1 కారణాలు

22.1.1 బృంద సమావేశాలు జరగకపోవడం

22.1.2 రోజువారి పుస్తకాలు రాయకపోవడం, ఏ రోజు కారోజు పర్యవేక్షకులు ముగింపు నగదు నిల్వను సరిచూడకపోవడం.

22.1.3 రోజువారీగా సరియైన పర్యవేక్షణ చేయకపోవడం

22.1.4 పాలకవర్గ సభ్యులు తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించకపోవడం

22.1.5 సంఘం, సమితి ప్రతినిధులు సంఘాలలో ఆకస్మిక తనిఖీలు మరియు పంపిణీ చేసిన అప్పులను తనిఖీ చేయకపోవడం

22.1.6 సంఘాల / సమితి గణకుల నుండి పూచీకత్తు దస్తావేజులు తీసుకోకపోవడం

### 22.2 నివారణా చర్యలు

22.2.1 రోజువారీ పర్యవేక్షణ తప్పకుండ చేయాలి. ముగింపు నగదు నిల్వలను సరిచూసి పర్యవేక్షకులు సంతకాలు చేయాలి.

22.2.2 సంఘాల/సమితి గణకుల చేతిలో ముగింపు నగదు నిల్వలు ఎక్కువ మొత్తంలో, ఎక్కువ రోజులు ఉండకుండా పర్యవేక్షకులు చూసుకోవాలి.

22.2.3 సమితి, సంఘ ప్రతినిధులు అప్పుల తనిఖీ తప్పనిసరిగా చేయాలి.

22.2.4 సంఘాల/సమితి గణకుల నుండి పూచీకత్తు దస్తావేజులు, ప్రామిసరీ నోటు, బ్యాంక్ ఖాళీ చెక్కులను తప్పకుండ తీసుకోవాలి.

22.2.5 అప్పుదరఖాస్తుపై సభ్యుల సెల్ నెంబరు తప్పకుండా రాయాలి.

22.2.6 సమితి ప్రతినిధులు సభ్యసంఘాలను అన్నింటిని తరచుగా టెస్ట్ చెక్ చేయాలి.

22.2.7 సభ్యులకు ప్రింటెడ్ జమ రశీదును జారీచేస్తున్న సంఘాలలో మ్యాన్యువల్ జమరశీదును ఇచ్చే సందర్భం ఏర్పడితే అధ్యక్షులకు, పాలకవర్గ సభ్యులకు గణకులు ఖచ్చితంగా తెలుపాలి. మినిట్స్‌లో కూడా రాయాలి.

22.2.8 బృంద సమావేశాలు ఖచ్చితంగా జరిగేలా చూడాలి.

22.2.9 బృంద సమావేశాలు సక్రమంగా జరగడం కొరకు వెబ్ క్యామ్ (Web cam)ను ఏర్పాటు చేసుకోవాలి.

## 22.3 అనువర్తనా చర్యలు

22.3.1 గణకులు ఎవరైనా నగదు అపహరించిన యెడల వారి నుండి నగదును వడ్డీతో సహా వసూలు చేయాలి. వారిని సంఘంలో, సమితిలో ఉద్యోగంతో పాటు సంఘ సభ్యత్వం నుండి తొలగించాలి.

22.3.2 నిధుల అపహరణ చేసినవారు సంఘానికి, సమితికి చెల్లించవలసిన మొత్తాన్ని సకాలంలో చెల్లించని యెడల జామీనుదారుల నుండి వసూలు చేయాలి.

22.3.3 సాధారణ మహాసభను ఏర్పాటు చేసి నిధుల అపహరణ వివరాల గురించి సభ్యులకు తెలియజేయాలి.

స్వకృషి మహిళా పొదుపు సంఘాలలో ఈ నివేదిక తయారుచేసే నాటికి ఉన్న సమాచారం మేరకు జరిగిన నిధుల అపహరణ వివరాలు కింది విధంగా ఉన్నాయి:

| క్ర సం | సంఘం పేరు | సమితి పేరు | నిధులు అపహరించిన వారి వివరాలు | | అపహరించిన మొత్తం | తిరిగి చెల్లించిన మొత్తం | ఇంకనూ రావలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| | | | పేరు | హోదా | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | కేశవపట్నం 1 | శంకరపట్నం | స్వప్న | సంఘ గణకులు | 11,75,489 | 8,03,627 | 3,71,862 |
| 2 | ఆముదాలపల్లి | | రేణుక | సంఘ గణకులు | 8,49,109 | 2,32,100 | 6,17,009 |
| 3. | శ్రీ విశ్వశాంతి-1 | హుజురాబాద్-1 | రాజేశ్వరి | సంఘ గణకులు | 32,69,984 | - | 32,69,984 |
| | | | రజిత | సంఘ గణకులు | 1,05,000 | - | 1,05,000 |
| 4 | - | తిమ్మాపూర్ | వజ్రాలు | సమితి అధ్యక్షులు | 1,88,314 | 94,157 | 94,157 |
| 5. | ఎల్గూర్‌రంగంపేట | ఊకల్ | అనిత | సంఘ గణకులు | 19,32,381 | - | 19,32,381 |
| | | | సుమలత | సంఘ అధ్యక్షులు | 61,900 | 5,000 | 56,900 |
| | | | పూర్ణ | సంఘ పాలకవర్గం | 52,300 | 3,000 | 49,300 |
| 6 | విష్ణుపురి-2 | వరంగల్ | శ్రీలత | సంఘ గణకులు | 13,92,400 | 8,50,000 | 5,42,400 |
| | | | సత్యవతి | సంఘ అధ్యక్షులు | 6,21,400 | 1,80,000 | 4,41,400 |
| | | | తిరుమల | మాజీ పాలవకర్గం | 3,01,000 | 2,80,800 | 20,200 |
| | **మొత్తం** | | | | **99,49,277** | **24,48,684** | **75,00,593** |

విశ్వశాంతి 1 సంఘ పాలకవర్గం నగదు అపహరించిన సంఘ గణకురాలైన రాజేశ్వరిగారి సొంత ఇంటిని సంఘం పేరున రిజిస్ట్రేషన్ చేయించడమైనది.

నిధుల అపహరణ జరిగిన సంఘాలో అపహరణ జరిగిన మొత్తాన్ని వసూలు చేసుకోకపోవడానికి గల కారణాలు కింది విధంగా ఉన్నాయి:

- అపహరణ జరిగిన నగదును వసూలు చేసే బాధ్యత తమది కాదనే భావనలో సంఘ సభ్యులు ఉంటున్నారు. ఈ బాధ్యత పాలకవర్గానిదే అని భావిస్తున్నారు.

- అపహరణ జరిగిన నగదును వసూలు చేసే ప్రయత్నంలో ఎదురౌతున్న సమస్యలకు ప్రత్యేకించి చట్టపరమైన సమస్యలను (పోలీస్ కేసులు, కోర్టు కేసులు) ఎదుర్కొనడంలో ఆ సంఘ పాలకవర్గ సభ్యులు భయపడుతున్నారు.
- నగదు అపహరణ చేసిన గణకులకు స్థిరాస్తులు లేకపోవడం.
- భద్రతకై పూచీకత్తుదారులను సంఘ పాలకవర్గ సభ్యులు బాధ్యులను చేయకపోవడం.

## 23. సంఘాల, సమితుల ఆర్థిక ప్రగతి

### సంఘాలు

2025-26లో పొదుపు సంఘాల ఆర్థిక ప్రగతి కింది విధంగా ఉంది:

31 మార్చి 2026నాటికి 1,58,135సభ్యులు, 6,302 మార్గదర్శకులు, 363 పొదుపు సంఘాలు, 33 సమితులు ఉన్నాయి.

1 ఏప్రిల్ 2025 నాటికి 344 పొదుపు సంఘాలు ఉండగా, 2025-26లో 19 సంఘాలు ఏర్పాటు అయినవి. 31 మార్చి 2026నాటికి 363 పొదుపు సంఘాలు ఉన్నాయి.

31 మార్చి 2026నాటికి 352 సంఘాలు, 32 సమితులు మ్యాక్స్ చట్ట పరిధిలో నమోదైనాయి.

31 మార్చి 2026నాటికి సంఘాలలో నియమిత పొదుపులు రూ 1,24,85,62,179లు, సభ్యుల నియమిత పొదుపులపై సంఘం జమ చేసిన బోనస్ రూ 92,02,15,966లు ఉన్నాయి. అవిరత పొదుపులు రూ 17,26,837లు, నిర్ణీత నిక్షేపాలు రూ 1,15,79,229లు, సాధారణ పొదుపులు రూ 41,18,759లు, మార్గదర్శకుల నిక్షేపాలు రూ 11,40,71,236లు ఉన్నాయి. ఇతర నిధులు రూ 27,55,71,003లు, అభయనిధి నిక్షేపాలు రూ 8,55,47,020లు, మొత్తం సొంత నిధులు రూ 266,13,92,229లు ఉండగా, రూ 240,41,98,121లు సభ్యుల వద్ద అప్పులుగా కలవు.

### సమితులు

సంఘాలలో సభ్యులకు సమర్థవంతమైన సేవలు అందించుటకు, సంఘాలను పటిష్టపరచుటకు ఆ ప్రాంతంలో సంఘాలన్ని కలిసి సమితులను ఏర్పాటు చేసుకున్నాయి. ఈ ఉద్దేశ సాధనకు సమితులు తమ సభ్య సంఘాలకు సేవలు అందిస్తున్నాయి. సమితులు స్వయం పోషకత్వం పొందటానికి, సంఘాలకు సేవలు అందించటానికి కొన్ని నిధులను సేకరిస్తున్నాయి. 1 ఏప్రిల్ 2025 నాటికి 31 పొదుపు సమితులు ఉండగా, 2025-26లో 2 సమితులు విభజన జరిగి 2 సమితులు కొత్తగా ఏర్పడినవి. 31 మార్చి 2026నాటికి 33 పొదుపు సమితులు ఉన్నాయి.

సమితులలో 31 మార్చి 2026నాటికి సంఘాల నియమిత పొదుపులు రూ 16,29,47,945లు, సాధారణ పొదుపులు రూ 4,02,30,680లు, అభయనిధి నిక్షేపాలు రూ 8,55,95,510లు, విపత్సహాయనిధి రూ 9,94,98,219లు, ఇతర నిధులు రూ 1,65,44,696లు, మొత్తం సొంత నిధులు రూ 41,86,21,834లు కలవు. రూ 33,14,75,900లు సభ్యసంఘాల వద్ద అప్పులుగా కలవు.

# స్వకృషి సహకార ఉద్యమ చిహ్నం

స్వకృషి సహకార ఉద్యమం®

రి నెం : **622247, తేది : 22.03.2007**

Swa-Kru-Shi Cooperative Movement®

రి నెం : **622362, తేది : 22.03.2007**

సహకార వికాస సంస్థ ఆధ్వర్యంలో స్వకృషి సహకార ఉద్యమం 1990లో మహిళా పొదుపు సంఘాల ఏర్పాటుతో ప్రారంభమైంది. 1992 నుండి పురుషుల పొదుపు సంఘాలు ఈ ఉద్యమంలో పాల్గొంటున్నాయి. మనం ఈ సహకార ఉద్యమాన్ని ఒకే కుటుంబంగా భావించుకుంటున్నాము. మన ఈ ఉద్యమానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉండాలని సహవికాస భావించి, తెలుగులో, ఆంగ్లములో ఒక చిహ్నాన్ని రూపొందించినది. ట్రేడ్‌మార్క్‌ల చట్టానికి అనుగుణంగా, ఈ చిహ్నాన్ని ట్రేడ్ మార్క్‌ల రిజిస్ట్రార్ (Registrar of Trade Marks) వద్ద సహకార వికాస సంస్థ నమోదు చేయించింది. ఈ చిహ్నం మన స్వకృషి ఉద్యమానికి ప్రతిబింబం. ఇవి మన ఉద్యమ ప్రగతిని సూచిస్తున్నాయి. ఇవి సూచించిన విధంగా మన స్వకృషి ఉద్యమం ఇంతింతై వటుడింతయై అన్నవిధంగా అభివృద్ధి చెందాలని సహవికాస ఆకాంక్షిస్తున్నది.

# మహిళా పొదుపు సంఘాల ప్రగతి : 1990 నుండి 2026 వరకు

పట్టిక సంఖ్య : 1

| క్రమ సంఖ్య | వివరాలు | ప్రమాణం | 31-12-1990 నాటికి | 31-12-1995 నాటికి | 31-12-2000 నాటికి | 31-12-2005 నాటికి | 31-12-2010 నాటికి | 31-12-2015 నాటికి | 31-12-2020 నాటికి | 31-03-2024 నాటికి | 31-03-2025 నాటికి | 31-03-2026 నాటికి | క్రమ సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 1 |
| 1 | సభ్యత్వం | సంఖ్య | 1,422 | 13,830 | 45,605 | 79,238 | 1,08,688 | 1,39,044 | 1,48,732 | 1,54,692 | 1,56,289 | 1,58,135 | 1 |
| 2 | పొదుపు సంఘాలు | సంఖ్య | 8 | 63 | 253 | 269 | 277 | 323 | 322 | 345 | 344 | 363 | 2 |
| 3 | పొదుపు సమితులు | సంఖ్య | 1 | 6 | 27 | 22 | 22 | 25 | 28 | 31 | 31 | 33 | 3 |
| 4 | నియమిత పొదుపులు | రూపాయలలో | 90,019 | 74,01,827 | 4,71,44,423 | 8,58,52,910 | 21,01,78,691 | 47,83,44,704 | 80,17,33,709 | 10,1,91,80,869 | 1,11,69,17,210 | 1,24,85,62,179 | 4 |
| 5 | నియమిత పొదుపు బకాయిదారులు | సంఖ్య | - | 960 | 5,580 | 4,680 | 4,154 | 3,808 | 1,124 | 3,456 | 395 | 497 | 5 |
| 6 | నియమిత పొదుపు బకాయి మొత్తం | రూపాయలలో | - | 1,08,260 | 3,29,835 | 5,30,630 | 8,02,315 | 7,80,910 | 6,99,050 | 3,31,600 | 62,200 | 99,450 | 6 |
| 7 | బోనస్ | రూపాయలలో | - | - | - | 3,40,19,576 | 9,34,55,158 | 23,59,64,192 | 49,42,02,178 | 74,52,82,478 | 85,79,82,232 | 92,02,15,966 | 7 |
| 8 | అవిరత పొదుపు సభ్యత్వం | సంఖ్య | - | - | 828 | 2,619 | 5,448 | 15,345 | 23,865 | 17,765 | 10,684 | 153 | 8 |
| 9 | అవిరత పొదుపులు | రూపాయలలో | - | - | 4,52,740 | 40,44,032 | 1,31,11,663 | 6,75,76,765 | 18,27,59,475 | 18,46,12,952 | 15,28,11,467 | 17,26,837 | 9 |
| 10 | నిర్ణీత పొదుపు సభ్యత్వం | సంఖ్య | - | - | 78 | 251 | 622 | 1,801 | 3,826 | 3,292 | 2,494 | 181 | 10 |
| 11 | నిర్ణీత నిక్షేపాలు | రూపాయలలో | - | - | 2,06,700 | 14,15,360 | 39,78,895 | 3,56,86,108 | 13,90,12,966 | 14,90,07,310 | 12,39,31,967 | 1,15,79,229 | 11 |
| 12 | సాధారణ పొదుపు సభ్యత్వం | సంఖ్య | - | - | 214 | 587 | 1,342 | 2,609 | 6,895 | 5,969 | 3,652 | 2,003 | 12 |
| 13 | సాధారణ పొదుపులు | రూపాయలలో | - | - | 47,565 | 2,58,635 | 11,90,815 | 48,63,671 | 1,78,14,748 | 1,20,43,987 | 73,46,016 | 41,18,759 | 13 |
| 14 | మార్గదర్శకుల సంఖ్య | సంఖ్య | - | - | - | - | 346 | 1,452 | 5,753 | 6,259 | 6,028 | 6,302 | 14 |
| 15 | మార్గదర్శకుల నిక్షేపాలు | రూపాయలలో | - | - | - | - | 30,77,575 | 1,80,18,971 | 8,27,65,472 | 10,35,97,084 | 10,27,46,891 | 11,40,71,236 | 15 |
| 16 | అభయనిధి సభ్యత్వం | సంఖ్య | - | 9,374 | 18,607 | 29,699 | 58,051 | 91,707 | 1,24,578 | 1,39,999 | 1,44,046 | 1,49,133 | 16 |
| 17 | అభయనిధి నిక్షేపాలు | రూపాయలలో | - | 3,67,339 | 70,68,563 | 1,64,93,568 | 3,43,49,335 | 5,54,29,944 | 7,22,84,697 | 8,05,93,621 | 8,27,92,721 | 8,55,47,020 | 17 |
| 18 | సామూహిక నిధి పథక సభ్యత్వం - 1 | సంఖ్య | - | - | - | 50,080 | 80,578 | 1,22,200 | 1,44,402 | 1,39,999 | 1,51,707 | 1,53,900 | 18 |
|  | సామూహిక నిధి పథక సభ్యత్వం - 2 | సంఖ్య | - | - | - | - | - | 77,479 | 1,42,189 | - | - |  |  |
| 19 | నిధులు, మిగులు | రూపాయలలో | 9,324 | 19,23,793 | 99,10,153 | 3,38,32,213 | 6,95,31,958 | 13,94,40,334 | 14,70,02,728 | 27,34,29,224 | 24,74,31,609 | 27,55,71,003 | 19 |
| 20 | మొత్తం సొంత నిధులు (4+7+9+11+13+15+17+19) | రూపాయలలో | 99,343 | 96,92,959 | 6,48,30,144 | 17,59,16,294 | 42,88,74,090 | 103,53,24,689 | 203,31,14,143 | 256,77,47,525 | 269,19,60,113 | 266,13,92,220 | 20 |

# మహిళా పొదుపు సంఘాల ప్రగతి : 1990 నుండి 2026 వరకు

పట్టిక సంఖ్య : 1

| క్రమ సంఖ్య | వివరాలు | ప్రమాణం | 31-12-1990 నాటికి | 31-12-1995 నాటికి | 31-12-2000 నాటికి | 31-12-2005 నాటికి | 31-12-2010 నాటికి | 31-12-2015 నాటికి | 31-12-2020 నాటికి | 31-03-2024 నాటికి | 31-03-2025 నాటికి | 31-03-2026 నాటికి | క్రమ సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 1 |
| 21 | సమితి అప్పు | రూపాయలలో | - | 2,00,061 | 65,82,686 | 1,91,68,506 | 5,13,84,836 | 11,81,36,191 | 21,84,99,198 | 28,29,63,827 | 31,26,26,300 | 33,14,75,900 | 21 |
| 22 | మొత్తం నిధులు (20+21) | రూపాయలలో | 99,343 | 98,93,020 | 7,14,12,830 | 19,50,84,800 | 48,02,58,926 | 1,15,83,40,088 | 2,25,81,27,900 | 2,85,78,26,339 | 3,00,98,55,295 | 3,00,89,58,068 | 22 |
| 23 | అప్పు ఉన్న సభ్యుల సంఖ్య | సంఖ్య | 980 | 9,764 | 30,502 | 47,455 | 61,729 | 78,356 | 79,765 | 79,855 | 74,695 | 74,839 | 23 |
| 24 | మొత్తం అప్పుల సంఖ్య (26+28+30+32+34+36+38+40) | సంఖ్య | 980 | 9,764 | 30,502 | 63,412 | 94,788 | 1,44,439 | 1,72,163 | 1,74,747 | 1,74,788 | 1,65,629 | 24 |
| 25 | మొత్తం అప్పు నిల్వ (27+29+31+33+35+37+39+41) | రూపాయలలో | 91,904 | 86,46,091 | 5,77,56,269 | 15,24,21,353 | 36,68,47,007 | 93,98,14,757 | 1,87,36,70,964 | 2,33,65,65,077 | 2,44,70,35,689 | 2,40,41,98,121 | 25 |
| 26 | నియమిత అప్పుల సంఖ్య | సంఖ్య | - | - | - | 43,369 | 57,693 | 73,435 | 72,574 | 72,083 | 71,588 | 68,821 | 26 |
| 27 | నియమిత అప్పులు | రూపాయలలో | - | - | - | 11,31,92,719 | 25,68,17,266 | 51,98,11,390 | 78,30,36,271 | 94,33,92,454 | 98,67,21,809 | 1,01,08,15,018 | 27 |
| 28 | బోనస్ అప్పుల సంఖ్య | సంఖ్య | - | - | - | 11,177 | 21,878 | 35,337 | 45,433 | 48,568 | 49,661 | 48,569 | 28 |
| 29 | బోనస్ అప్పులు | రూపాయలలో | - | - | - | 2,85,69,388 | 9,19,14,330 | 22,58,48,546 | 42,91,67,531 | 61,66,07,255 | 67,10,66,673 | 70,30,95,300 | 29 |
| 30 | అభయనిధి అప్పుల సంఖ్య | సంఖ్య | - | - | - | 8,031 | 13,813 | 15,959 | 14,338 | 11,560 | 11,306 | 9,633 | 30 |
| 31 | అభయనిధి అప్పులు | రూపాయలలో | - | - | - | 93,30,646 | 1,37,84,725 | 1,63,04,544 | 1,34,45,656 | 1,08,07,999 | 1,02,88,364 | 92,50,107 | 31 |
| 32 | ని.పొ.బోనస్.అ.నిధి అప్పులసంఖ్య | సంఖ్య | 980 | 9,764 | 30,502 | 7 | - | - | - | - | - | ` | 32 |
| 33 | ని.పొ.బోనస్. అ.నిధి అప్పులు | రూపాయలలో | 91,904 | 86,46,091 | 5,77,56,259 | 23,100 | - | - | - | - | - | ` | 33 |
| 34 | అవిరత అప్పుల సంఖ్య | సంఖ్య | - | - | - | 712 | 1,030 | 2,166 | 2,647 | 1,495 | 1,291 | 31 | 34 |
| 35 | అవిరత అప్పులు | రూపాయలలో | - | - | - | 9,27,450 | 18,75,736 | 77,29,257 | 1,46,45,600 | 1,05,01,450 | 94,53,100 | 1,03,500 | 35 |
| 36 | నిర్ణీత అప్పుల సంఖ్య | సంఖ్య | - | - | - | 103 | 128 | 365 | 974 | 785 | 687 | 53 | 36 |
| 37 | నిర్ణీత అప్పులు | రూపాయలలో | - | - | - | 2,84,150 | 8,00,050 | 68,76,550 | 2,69,99,614 | 2,82,47,350 | 2,37,12,720 | 13,54,850 | 37 |
| 38 | బంగారం అప్పుల సంఖ్య | సంఖ్య | - | - | - | 13 | 70 | 29 | 51 | - | - | ` | 38 |
| 39 | బంగారం అప్పులు | రూపాయలలో | - | - | - | 93,900 | 6,27,900 | 7,25,100 | 25,74,150 | - | - | ` | 39 |
| 40 | ప్రత్యేక అప్పుల సంఖ్య | సంఖ్య | - | - | - | - | - | 16,449 | 34,079 | 37,905 | 38,298 | 36,526 | 40 |
| 41 | ప్రత్యేక అప్పులు | రూపాయలలో | - | - | - | - | - | 15,67,07,728 | 58,63,47,364 | 70,59,52,027 | 72,62,78,115 | 65,70,75,020 | 41 |

# మహిళా పొదుపు సంఘాల ప్రగతి : 1990 నుండి 2026 వరకు

పట్టిక సంఖ్య : 1

| క్రమ సంఖ్య | వివరాలు | ప్రమాణం | 31-12-1990 నాటికి | 31-12-1995 నాటికి | 31-12-2000 నాటికి | 31-12-2005 నాటికి | 31-12-2010 నాటికి | 31-12-2015 నాటికి | 31-12-2020 నాటికి | 31-12-2023 నాటికి | 31-03-2024 నాటికి | 31-03-2025 నాటికి | క్రమ సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 1 |
| 42 | మార్గదర్శకుల అప్పుల సంఖ్య | సంఖ్య | - | - | - | - | 176 | 699 | 2,067 | 2,151 | 1,957 | 1,996 | 42 |
| 43 | మార్గదర్శకుల అప్పులు | రూపాయలలో | - | - | - | - | 10,27,000 | 58,11,642 | 1,74,54,778 | 2,10,56,542 | 1,95,14,908 | 2,25,04,326 | 43 |
| 44 | అప్పు బకాయిదారులు | సంఖ్య | - | 869 | 4,486 | 3,721 | 2,180 | 3,336 | 618 | 1930 | 278 | 271 | 44 |
| 45 | మొత్తం అప్పుబకాయి (45+47+49+51) | రూపాయలలో | - | 88,425 | 12,17,850 | 13,09,275 | 17,63,113 | 24,72,050 | 17,66,973 | 34,53,600 | 2,23,350 | 4,29,350 | 45 |
| 46 | నియమిత అప్పు బకాయిల సంఖ్య | సంఖ్య | - | - | - | 3,440 | 1,733 | 2,522 | 572 | 1930 | 264 | 271 | 46 |
| 47 | నియమిత అప్పు బకాయిల మొత్తం | రూపాయలలో | - | - | - | 10,44,525 | 14,61,660 | 19,91,550 | 11,42,523 | 19,75,850 | 9,77,350 | 1,76,050 | 47 |
| 48 | బోనస్ అప్పు బకాయిల సంఖ్య | సంఖ్య | - | - | - | 600 | 294 | 521 | 248 | 1007 | 123 | 171 | 48 |
| 49 | బోనస్ అప్పు బకాయి మొత్తం | రూపాయలలో | - | - | - | 1,78,350 | 2,22,600 | 3,23,500 | 5,59,100 | 14,13,650 | 5,93,700 | 99,000 | 49 |
| 50 | అభయనిధి అప్పు బకాయిల సంఖ్య | సంఖ్య | - | - | - | 286 | 172 | 293 | 124 | 238 | 60 | 62 | 50 |
| 51 | అభయనిధి అప్పు బకాయి మొత్తం | రూపాయలలో | - | - | - | 86,400 | 78,853 | 1,57,000 | 65,350 | 64,100 | 35,950 | 14,800 | 51 |
| 52 | ని.పొ.,బోనస్,అ.నిధి అప్పు బకాయి సంఖ్య | సంఖ్య | - | 869 | 4,486 | - | - | - | - | - | -` | ` | 52 |
| 53 | ని.పొ.,బోనస్,అ.నిధి అప్పు బకాయి మొత్తం | రూపాయలలో | - | 88,425 | 12,17,850 | - | - | - | - | - | - | ` | 53 |
| 54 | సంఘాలలో సగటు సభ్యత్వం (1/2) | సంఖ్య | 177 | 219 | 228 | 295 | 392 | 430 | 462 | 447 | 454 | 435 | 54 |
| 55 | సంఘాలలో సగటు నియమిత పొదుపులు(4/1) | రూపాయలలో | 68 | 535 | 1,034 | 1,083 | 1,935 | 3,440 | 5,390 | 6,588 | 7,146 | 7,895 | 55 |
| 56 | సంఘాలలో సగటు బోనస్ (7/1) | రూపాయలలో | - | - | - | 429 | 860 | 1,697 | 3,323 | 4,818 | 5,490 | 5,819 | 56 |
| 57 | అప్పు ఉన్న సభ్యుల సగటు అప్పు(25/23) | రూపాయలలో | 93 | 885 | 1,894 | 3,212 | 5,943 | 11,994 | 23,490 | 29,260 | 32,760 | 32,125 | 57 |
| | | | | 1,990 | 2000 | 2,005 | 2010 | 2015 | 2020 | 2024 | 2024-25 | 2025`26 | |
| 58 | నియమిత అప్పుల పంపిణీ | రూపాయలలో | - | - | - | 9,44,70,843 | 18,36,33,526 | 40,84,02,284 | 51,49,24,370 | 21,77,69,120 | 62,94,52,203 | 68,33,33,031 | 58 |
| 59 | ఇచ్చిన నియమిత అప్పుల సంఖ్య | సంఖ్య | - | - | - | 31,014 | 27,298 | 39,509 | 31,921 | 13,987 | 30,648 | 30,877 | 59 |
| 60 | బోనస్ అప్పుల పంపిణీ | రూపాయలలో | - | - | - | 2,84,28,300 | 6,21,48,680 | 17,95,00,355 | 29,35,96,423 | 13,90,03,638 | 41,58,18,969 | 46,95,11,670 | 60 |
| 61 | ఇచ్చిన బోనస్ అప్పుల సంఖ్య | సంఖ్య | - | - | - | 9,033 | 11,897 | 22,711 | 24,303 | 10,040 | 26,317 | 26,162 | 61 |

## మహిళా పొదుపు సంఘాల ప్రగతి : 1990 నుండి 2026 వరకు

పట్టిక సంఖ్య : 1

| క్రమ సంఖ్య | వివరాలు | ప్రమాణం | 31-12-1990 నాటికి | 31-12-1995 నాటికి | 31-12-2000 నాటికి | 31-12-2005 నాటికి | 31-12-2010 నాటికి | 31-12-2015 నాటికి | 31-12-2020 నాటికి | 31-12-2023 నాటికి | 31-03-2024 నాటికి | 31-03-2025 నాటికి | క్రమ సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 1 |
| 62 | అభయనిధి అప్పుల పంపిణీ | రూపాయలలో | - | - | - | 1,31,00,525 | 1,80,23,701 | 3,56,84,914 | 3,28,28,925 | 82,63,028 | 3,20,22,666 | 3,03,43,350 | 62 |
| 63 | ఇచ్చిన అభయనిధి అప్పుల సంఖ్య | సంఖ్య | - | - | - | 7,798 | 10,590 | 20,351 | 19,237 | 5,369 | 19,439 | 18,614 | 63 |
| 64 | ని.పొ,బోనస్,అభయనిధి అప్పుల పంపిణీ | రూపాయలలో | 2,00,995 | 1,17,18,480 | 6,99,80,779 | 30,000 | - | - | - | - | - | ` | 64 |
| 65 | ని.పొ,బోనస్,అభయనిధి అప్పుల సంఖ్య | సంఖ్య | 1,045 | 11,343 | 31,131 | 10 | - | - | - | - | - | ` | 65 |
| 66 | ఇచ్చిన అవిరత అప్పుల పంపిణీ | రూపాయలలో | - | - | - | 13,90,050 | 22,56,692 | 1,27,85,635 | 2,16,20,881 | 69,25,560 | 1,75,42,409 | 20,02,700 | 66 |
| 67 | ఇచ్చిన అవిరత అప్పుల సంఖ్య | సంఖ్య | - | - | - | 678 | 868 | 2,605 | 2,776 | 683 | 1,378 | 167 | 67 |
| 68 | ఇచ్చిన నిర్ణీత అప్పుల పంపిణీ | రూపాయలలో | - | - | - | 2,32,300 | 4,97,300 | 76,44,300 | 1,95,50,050 | 73,08,450 | 1,66,13,650 | 28,50,100 | 68 |
| 69 | ఇచ్చిన నిర్ణీత అప్పుల సంఖ్య | సంఖ్య | - | - | - | 73 | 73 | 309 | 533 | 153 | 318 | 57 | 69 |
